TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను
నమస్తే భారత్
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.
9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 81 ISSUE NO : 81 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | ఆదివారం, ఆగష్టు 24 2025 Sunday,August,24,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4/- RS : 4/-

## స్థానిక ఎన్నికల నిర్వహణకు

# ప్రభుత్వం ఓకే..!!

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం**

**తెలంగాణలో స్థానిక సమరం...**

**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!**

**రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు**

**బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక**

**42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం**




**హైదరాబాద్,ఆగస్ట్23:**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరఫున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది.రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం



భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది.
ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమవేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.

## మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

### ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ రియాక్షన్



**మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి**

**పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్**

**ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**

**ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్**

## రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి



**అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్**

**ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన**

**గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని**

**సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి**

## యూరియా కోసం రైతుల అగచాట్లు

**క్యూలైన్లలో పడుతున్న తిప్పలు**

**పాలమూరులో సొమ్మసిల్లిన రైతు**



**హైదరాబాద్,ఆగస్ట్23:**
దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడుకునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాసున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు.
మిగతాది 2లో...

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

**రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ**

**హైదరాబాద్,ఆగస్ట్23:**
సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. మిగతాది 2లో...




2లో

## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి**

**-తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా**

**అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్**

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

**వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

**హైదరాబాద్,ఆగస్ట్23:** ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణ లో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. మిగతాది 2లో...



## తక్షణం యూరియా సరఫరా చేయండి

**ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ తో తుమ్మల**


2లో

## 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

**కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి**

**మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ**

**మల్కాజిగిరి సమస్యలపై చర్చ**

**హైదరాబాద్,ఆగస్ట్23:** బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగతాది 2లో...



# తక్షణం యూరియా సరఫరా చేయండి

## ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ తో తుమ్మల

**హైదరాబాద్,ఆగస్ట్23**
రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ




వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్ఎల్ తెలంగాణ సేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొరతపై వారితో చర్చించారు.

# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

**న్యూఢిల్లీ,ఆగస్ట్23** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం



ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు‘ అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.

మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

బెంగళూరు,**ఆగస్టు 23**
ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

**(మొదటి పేజీ తరువాయి)**
కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అంది ంచామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేద ని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు.

# రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. “భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం” అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు.అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. “పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి” అని ఆయన వివరించారు.భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

**(మొదటి పేజీ తరువాయి)**
ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

# సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

**(మొదటి పేజీ తరువాయి)**
అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ-ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-÷-ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు.

# యూరియా కోసం రైతుల అగచాట్లు

**(మొదటి పేజీ తరువాయి)**
కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 81
Sunday,august,24,2025
ఆదివారం,
ఆగష్టు 24, 2025
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# కార్మికులకు లేబర్ కార్డులు అందించడం హర్షనియం

**శంషాబాద్ ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షులు. చిన్నగండు. భాస్కర్**



**నమస్తే భారత్, రాజేంద్రనగర్, ఆగస్టు 23** ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులకు లేబర్ కార్డులు అందించడం అర్షనీయమని ఎలక్ట్రికల్ యూనియన్ శంషాబాద్ అధ్యక్షులు భాస్కర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని రాళ్లగూడలో శుక్రవారం ఎన్జీవో ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ యూనియన్ కార్మికులకు లేబర్ కార్డు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే లేబర్ కార్డులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దాసు, కార్యనిర్వహణాధికారి లింగం, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, పరమేష్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ హాజీ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ తనిఖీ





**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ ను జిల్లా మైనారిటీ అధికారి ఎం. ఎ. రషీద్ విజలెన్స్ అధికారులు జమీర్ ఖాన్ ఎంఏ మసూద్ లతో కలిసి రెసిడెన్టీయల్ స్కూల్ తనకి చేయడం జరిగింది. కిచెన్ స్టోర్ లోని ఆహార పదార్థాల సామాగ్రిని స్టాక్ రిజిస్టర్ను ఫుడ్ క్వాలిటీ రిజిస్టర్ను, స్టూడెంట్ అటెండెన్స్ రిజిస్టర్ను, కిచెన్ రూమ్, డైనింగ్ హాల్ డార్మెటరీ, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్, స్టాఫ్ రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించడం జరిగింది. అల్పాహార సమయంలో విద్యార్థులతో పాటు కూర్చొని అల్పాహారాన్ని భుజించడం జరిగింది. ఫుడ్ కమిటీ విద్యార్థులతో ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే విధంగా ఆహార నాణ్యత కొనసాగించాలని ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ వార్డెన్ లకు విజలెన్స్ అధికారులు సలహా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజలెన్స్ అధికారులు జమీర్ ఖాన్, ఎంఏ మసూద్ తో తనకి నిర్వహించడం జరిగింది.

# యూరియాను వెంట వెంటనే సూచనల ప్రకారం అందించండి



**నమస్తే భారత్ కురవి :**కురవి మండల కేంద్రంలో కర్షక సేవ సహకార సంఘంలో రైతులకు యూరియా పంపిణీ ప్రక్రియ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి మాడిశెట్టి నరసింహస్వామి,డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఏడిఏ విజయచంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహరావులతో కలిసి పరిశీలించారు,ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి నరసింహస్వామి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చిన యూరియా అందరికీ అందేలా ఏర్పాట్లు చేసి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,ప్రభుత్వం నుండి వచ్చిన యూరియాను వెంట వెంటనే సూచనల ప్రకారం అందించడం జరుగుతుందని, కురవి కర్షక సేవ సహకార సంఘం లో వచ్చిన (444) యూరియా బస్తాలను పంపిణీ చేయడం జరుగుతుందని, అలాగే నేరెడ గ్రామంలోని కేంద్రంలో (222) బస్తాల యూరియా పంపిణీ పూర్తి అయ్యిందని, ప్రభుత్వం నుండి వచ్చిన వెంట వెంటనే రైతులకు క్రమ పద్ధతిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించడం జరుగుతుందని నరసింహస్వామి అన్నారు,ప్రత్యేక అధికారి వెంట సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది లయ, రమ్య, దేవ, జయశ్రీ, రెడీయా విజేందర్, జితేందర్ తదితరులు ఉన్నారు.

# బోయ భీమయ్య పార్థిక దేహానికి బీజేపీ నేతల నివాళి

**కుటుంబానికి తోచిన ఆర్థిక సహాయం అందించారు**





**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్23:** షాద్‌నగర్ నియోజకవర్గంలోని లచ్చంపేట గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకుడు, కరుడుకట్టిన కార్యకర్త బోయ భీమయ్య అకస్మాత్తుగా మృతిచెందడం తీవ్ర బాధాకరం ఈ సందర్భంలో బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్, బోయ కురుమయ్య, సురేష్, యాదయ్య, రమేష్ తదితరులు ఆయన ఇంటికి వెళ్లి పార్థిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు తరువాత వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంతేకాదు బాధిత కుటుంబానికి తోచిన ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# నేటి నుంచే శంషాబాద్ లో ఐసిఎన్ అతిపెద్ద శరీర దృఢత్వ పోటీలు

**డెక్కన్ అప్రైజింగ్ 2025 హైదరాబాద్ ఆతిథ్యం**
**హైదరాబాదుకు ప్రపంచ ప్రమాణాలతో మాదక ద్రవ్యరాహిత ఫిట్నెస్ పోటీలకు ఆహ్వానం**
**ఐ సి ఇన్ ఇండియా, ఐసిఎల్ యు ఏ ఈ అధ్యక్షుడు డెక్కన్ అప్రైసింగ్ నిర్వాహకులు జే ఆచార్య**




**నమస్తే భారత్, రాజేంద్రనగర్, ఆగస్టు :**22, 23 24 తేదీల్లో ఐసిఎన్ అతిపెద్ద సహజ శరీర దృఢత్వం పోటీలు డెక్కన్ అఫ్ రైసింగ్ 2025 కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వని ఉందని ఐ సి ఎన్ ఇండియా, ఐసిఎన్ యూఏఈ అధ్యక్షుడు డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో ఎస్సార్ క్లాసిక్ కన్వెన్షన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జే ఆశ్చర్య మాట్లాడుతూ ఈవెంట్ ఇదే కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో 400 మందికి పైగా అత్లేట్లు దేశ విదేశాల నుంచి హాజరుకానున్నారని, ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్ కు వెల్వర్డ్స్ ప్రజెంట్ పార్ట్నర్ గా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈవెంట్ కు ప్రత్యేక ఆకర్షణగా న్యాచురల్ ఫిట్నెస్ మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. వివిధ వయసు విభాగాలు కేటగిరీలలో బాడీ బిల్డింగ్ ఫిట్ ఫ్యాషన్ ఫిట్నెస్ మోడలింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఛాలెంజర్ల పోటీలు ఉన్నాయని తెలిపారు. భారతదేశాన్ని మక్కాఫ్ నేచురల్ ఫిట్నెస్ గా నిలబెట్టడమే మా లక్ష్యం అని హైదరాబాద్కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్యరహిత ఫిట్నెస్ పోటీలను తీసుకువస్తున్నామని తెలిపారు. అత్తిలిట్లకు అంకితభావం అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. విభిన్న కేటగిరి పోటీలలో మెన్ ఫిజిక్ క్లాసిక్ ఫిజిక్ బాడీ బిల్డింగ్ మహిళల కోసం బికినీ ఫిగర్ ఫిట్నెస్ మోడల్ స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయని తెలిపారు. వీటికి తోడు ట్రాన్స్ఫర్మేషన్ ఛాలెంజ్ విత్ ఫ్యాషన్ వంటి ప్రజాధరణ పొందిన విభాగాల్లోనూ ఫిట్నెస్ గ్లామర్ కలయికతో పోటీలు జరుగుతాయని అన్నారు. ఈ వేదికపై ఐసీఎల్ ప్రోస్ అంతర్జాతీయ ఛాంపియన్లు ఫిట్నెస్ సైకాన్లు లైఫ్ స్టైల్ ఇన్ఫ్లుఅన్సర్లు స్టార్ అత్యులేటర్ తో పాటు అభ్యాసకు అత్తిలిట్లు కూడా గ్లోబల్ స్థాయిలో తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఐసిఎన్ సర్టిఫైడ్ అంతర్జాతీయ జడ్జీలు కఠినమైన యాంటీ డోపింగ్ ప్రోటోకాల్ అమలు చేయనున్నారని అన్నారు. ఈ ఈవెంట్ ను అత్యధిక ఎల్ఈడి స్టేజ్ ప్రొడక్షన్ ద్వారా గ్లోబల్ స్థాయిలోని నేచురల్ ఫిట్నెస్ అభిమానులకు ప్రదర్శించనున్నామని తెలిపారు. ఇది అత్తిలిట్లకు ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది అన్నారు. మూడు రోజుల ఈవెంట్లో 23.వ తేదీ 400 మందికి పైగా రిజిస్ట్రేషన్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరుగుతుందని, 23, 24 తేదీలలో ప్రధాన పోటీలు జరుగుతాయని తెలిపారు. వివిధ విభాగాలలో గెలుపొందిన వారిని సత్కరించనున్నామని ఈ పోటీలకు ఐసీఏ ఇండియా చానల్స్ ద్వారా రిజిస్టర్ చేసిన నేచురల్ అథ్లెట్లకి అనుమతి ఉందన్నారు అర్హత పొందడానికి అథ్లెట్లు ఐసిఎల్ యాంటీ డోపింగ్ నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో వేసే ఆక్సిజన్ టెస్టులు ఇన్ సీజన్ ఈవెంట్ టెస్టింగ్ తప్పనిసరిగా ఉంటాయని తెలిపారు. సమావేశంలో ఐసి అని ఇండియా హెడ్ జడ్జితోయ్ కాంట్ లీవ్ బెల్ వర్ద్స్ సహా వ్యవస్థాపకుడు ఆదిత్య పాల్గొన్నారు.

# కొత్తగూడెం సివిల్ డిపార్ట్మెంట్ లో ఐఎన్టీయూసీ సమావేశం...

**కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మాట్లాడిన వైస్ ప్రెసిడెంట్ రజాక్...**





**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 23)** కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో శనివారం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు వైస్ ప్రెసిడెంట్ రజాక్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యోగుల పలు సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు.136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా 5000 ఐదు వేల రూపాయలు ఇప్పించిన ఘనత సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , ఐఎన్టీయూసీ యూనియన్ అని తెలియజేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఐఎన్టీయూసీ యూనియన్ కృషినీ గుర్తించి యూనియన్ కు మద్దతుగా ఉండాలని కోరారు. ఏరియాలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై జనరల్ మేనేజర్ శాలెం రాజు , ఏ.జీ.ఎం రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు.భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు పలు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ యూనియన్ కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొడిగ రాజేశ్వర్ రావు , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు గౌస్ , సీతా రామరాజు , ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్ , ఆర్. సి.హెచ్.పి పిట్ సెక్రటరీ శంకర్ బాబు , సిహెచ్.కుమార్ స్వామి , రామవరం ఇన్చార్జ్ బాను కమల్ , టి.వెంకటేశ్వర్లు ,అమర్ లాల్మ , బండారి కొమరయ్య , శ్రీపాల్ రెడ్డి , రాజేందర్ , ఐ.శ్రీనివాస్ , దాసరి శ్రీనివాస్ , కోరి, కొలుగురి శ్రీనివాస్ , దులం ప్రవీణ్ మరియు కాంటాక్ట్ కార్మికులు యాకయ్య , శంకర్ , దుర్గ ప్రసాద్ , మిరియాల శ్రీనివాస్ , సంజయ్ , ఇబ్రహీం , విజయ్ , శ్రీనివాస్ , పవన్ , క్రాంతి కుమార్ , జ్యోతి , చిన్ని , ఆదాము , హుస్సేన్ ,రాజు, రవి,స్వామి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

**గణేష్ మండప నిర్వాహకులు తీసుకోవలిసిన జాగ్రత్తలు**
**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్**



**తేదీ, 23. 08. 2025, (నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్ జిల్లాతో పాటు వివిధ మండలాలు 1) గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా online లో అప్లై చేసుకొని సంబందిత పత్రాలు police స్టేషన్ లో ఇవ్వగలరు. (ఆన్లైన్ పోర్టల్ లింకు : https://policeportal.tspolice.gov.in/index.htm ను సందర్శించి తగు వివరాలను నమోదు చేసుకొని ,వాటి యొక్క ప్రింట్ అవుట్ ను సంబందిత పోలీస్ స్టేషన్ లో సమర్పించ గలరు)2) online లో అప్లై చెసుకున్న తర్వాత వచ్చే QR code ని మీ గణేష్ మండపం లో, మీ మండపం దగ్గరికి వచ్చే పోలీస్ అధికారికి కనబడే విధంగా ఉంచగలరు.

3) గణేష్ మండపానికి పైన విద్యుత్ తీగలు తగలకుండా విద్యుత్ స్తంభానికి దూరంగా మండపం ప్రతిష్టించుకోగలరు.

4) విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని మాత్రమె గణేష్ మండపానికి విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి

.5) గణేష్ మండపం లో అగ్ని ప్రమాద జాగ్రత్తలు తీసుకోవాలి. గణేష్ మండపానికి దగ్గరగా నీటి తో నిండిన బకెట్, ఇసుక తో నింపిన బకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలి.

6) గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా CC కామెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

7) గణేష్ మండపం లో ఏర్పాటు చేసుకున్నటువంటి విద్యుత్ తీగలు మండపానికి వచ్చే భక్తులకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి మరియు విద్యుత్ తీగల జాయింట్ లను టేప్ తో వేయాలి.

8) గణేష్ మండపం లో ఎల్లప్పుడూ రాత్రి సమయంలో గాని పగలు సమయం లో గాని కనీసం ఇద్దరు వ్యక్తులు ఉండేటట్లు చూసుకోవాలి.

9) చుట్టు ప్రక్కల నివసించే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దాన్ని ఇచ్చే లౌడ్ స్పీకర్స్ ని ఉపయోగించకపోవడమే మంచిది.

10) రోడ్డు కి దగ్గర కాని రోడ్డు మీద కాని గణేష్ మండపం ఏర్పరచుకున్నట్లయితే వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది కలిగేట్లు ఉండకూడదు.

11) గణేష్ స్తాపన గురించి గాని నిమజ్జనం గురించి గాని వేరే సామాజిక వర్గానికి ఇబ్బంది కలిగించే విధంగా సోషల్ మీడియా లో అసత్య ప్రచారం చేయకూడదు.

12) నిమజ్జన సమయంలో సంభవించే ప్రమాదాలను నివారించడానికి మీరు కొన్ని నియమాలను అనుసరించడం ద్వారా మీ గణేష్ చతుర్థిని సంతోషంగా మరియు సురక్షితంగా చేసుకోగలరు.

13) ఊరేగింపులు

నిమజ్జన ఊరేగింపులో అన్ని వయసుల భక్తులు పాల్గొంటారు. ఈ ఊరేగింపులలో భక్తులందరూ రోడ్లపై నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని జరుపుకుంటారు. ఊరేగింపు ప్రారంభించే ముందు, ఊరేగింపు ఏ మార్గంలో వెళ్తుందో మీరు ఎల్లప్పుడూ ఆలోచించాలి. ఊరేగింపును నడిపించే బాధ్యత కనీసం ఇద్దరికి అప్పగించాలి. ఒకరు రోడ్డు ట్రాఫిక్కు మార్గనిర్దేశం చేయాలి మరియు మరొకరు సరైన మార్గంలో ఊరేగింపును నడిపించాలి. ఊరేగింపులకు ఇరువైపులా తాళ్లు పట్టుకోవడానికి కనీసం నలుగురు వ్యక్తులు ఉండాలి. దీంతో ఊరేగింపులు సులువుగా ముందుకు సాగడంతోపాటు ప్రమాదాలు జరగకుండా వాహనాలకు సౌకర్యంగా ఉంటుంది . ఊరేగింపులో పాల్గొనే తల్లులను వారి స్వంత పిల్లలను చూసుకోమని అడగండి.

14) క్రాకర్స్

మీరు బహిరంగ మరియు విశాలమైన ప్రదేశంలో క్రాకర్లను వెలిగించేలా చూసుకోవాలి. రోడ్లపై జనసంచారం ఎక్కువగా ఉండడం వలన ప్రమాదకరం కాబట్టి రోడ్డుపై ఊరేగింపులు జరుగుతున్నప్పుడు మీరు క్రాకర్స్ వెలిగించడం మానుకోవాలి. ఇది కాలుష్యాన్ని నివారించడానికి సహాయపడుతుంది. క్రాకర్స్ వెలిగించడం ఆనందం మరియు ఆనందాన్ని వ్యక్తీకరించే ఏకైక మార్గం కాదు.

15) నిమజ్జన ఊరేగింపు సరైన సమయానికి ప్రారంభం కావాలి. ఊరేగింపులు ఆలస్యంగా బయలు దేరితే రోడ్లపైనే జనం రద్దీగా ఉంటారు. అధిక శబ్ద కాలుష్యం కలిగించే %ణజీ% లకు అనుమతిలేధు. కేవలం రెండు బాక్స్ లకు మాత్రమే అనుమతించ బడుతాయి. రోడ్డుపై బిగ్గరగా సంగీతం మరియు మ్యూజిక్ బ్యాండ్ ప్లే చేయడానికి బదులుగా మీరు ఊరేగింపు సమయంలో ఆర్తి లేదా గణేష్ వందన లేదా జై గణేష్, జై గణేష్ కీర్తనలు పాడవచ్చు. మీరు లెజిమ్ లేదా తాల్ వంటి సాంప్రదాయ వాయిద్యాలను కూడా ఉపయోగించవచ్చు. ఇది శబ్ద కాలుష్యాన్ని నివారిస్తుంది.

16) నిమజ్జన ఊరేగింపులో రసాయన సంబందిత రంగులు మరియు ఏ ఇతర పౌడర్స్ ని చల్లడం లాంటివి చేయకూడదు.

17) నిర్ణిత సమయానికే మరియు మీకు కేటాయించిన సమయానికే గణేష్ నిమజ్జం చేయాలి.

18) ఏమైనా అవాంచనీయ సంఘటనలు జరిగినట్లయితే police స్టేషన్ లో లో గాని 100 నంబర్ కి డయల్ చేసి ఫిర్యాదు చేయగలరు.

19) నిమజ్జనం చెరువులో కాని వాగులో కాని ఇతర నీళ్ళు నిల్వ ఉన్న ప్రదేశాలలో వేసేటప్పుడు నీటి లోతు తెలియనపుడు అందులో దిగి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు. చిన్న పిల్లలను వెంట తీసుకోకపోవడమే మంచిది,వినాయకుడిని నిమజ్జనంకి తీసుకొనివెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోగలరు.

# సిపిఎస్ విధానం రద్దుకై,ఆగస్టు 23 చీకటి రోజు,తపక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు







**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్:** తేదీ 23 -8 2025 శనివారం రోజు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో తో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఆగస్టు 23.శనివారం,తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి, నరసింహ మాట్లాడుతూ,2014 ఆగస్టు 23న జీవో 28 ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల పాలిట,గొడ్డలి పెట్టు లాంటి సిపిఎస్ విధానాన్ని అమలు పరచడం జరిగిందని ఈ రోజున తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చీకటి రోజుగా ప్రకటించి నల్ల బ్యాడ్జీలను ధరించి పాఠశాల స్థాయిలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరారు.ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం, పాలకులు ఎన్నికల సమయంలో వంద రోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మరియు జిల్లా మహిళా కన్వీనర్ విజయ,జిల్లా కార్యదర్శి రవికుమార్,మండల అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాత్ రెడ్డి, చిన్న నర్సిములు, నగర అధ్యక్ష కార్యదర్శులు మన్నే శ్యామ్, అశోక్ రెడ్డి,ఉపాధ్యాయ బృందము మధుసూదన్ రావు భాను ప్రకాష్, మంగళ, శశిరేఖ, లక్ష్మణ్, ప్రతాప్, రఘు రామ్ రెడ్డి, శ్రీదేవి శిరీష, పద్మజ, గీత రజిత వెంకటేష్ పాల్గొన్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 81
Sunday,august,24,2025
ఆదివారం,
ఆగష్టు 24, 2025
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# శ్రీయుత గౌరవనియులైన కార్మిక శాఖ అధికారికి నమస్కరించి వ్రాయునది

**ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ మరియు అవినీతి నిరోధక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం**






**తేదీ, ఆగస్టు,. 23, 2025( నమస్తే భరత్ ప్రతినిధి):**నిర్మల్ జిల్లా // భైంసా పట్టణంలో కార్మిక శాఖ అధికారి వినతిపత్రం అందజేశారు బీడీ కార్మికులకు కిరాన సామాన్లు సొన్ పాపడి , ఖుర్ ఖురే, గులాబీ జామున ఇతర సామాన్లు దేశాయి యజమాన్యం బీడీ కార్మికులకు అందజేయడం పై చర్యలు తీసుకోవాలని ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ అవినీతి నిరోధక సంఘం ఆధ్వర్యంలో కార్మిక శాఖ అధికారి నవీన్ కుమార్ ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ మరియు అవినీతి నిరోధక సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భైంసా డివిజన్ పరిధిలోని చాత, కల్లూరు, నర్సాపూర్ హెడ్ ఆఫీస్ లో బీడీ టెకెదర్ లతో కమిషన్ పై సరుకులు అందజేసి, కంపెని లో కార్మికులకు విక్రయాలు చేసి, సొమ్మును చేసుకుంటున్నారు. అకంపెని యజమాన్యం పన్ను ఎగవేత వేసి అసలు ఓరిజినల్ నూ వస్తువులు నిర్ధయణ లేకుండా అదికారులగు సమాచారం ఇవ్వకుండా ఇష్టరాజ్యంగా ఈ వ్యా పారం కోట్లాది. రూపంత సాగుతోంది. సమగ్రమైన విచారణ జరిపి కార్మిట్రంకు న్యాయం చేయాలని మా . విజ్ఞప్తి. ఆర్జిఎన్ హ్యూమన్ రైట్స్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యవంశీ మాధవరావు పటేల్, కార్యదర్శి జల్ల హన్మండ్లు ఉన్నారు

# ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి పల్లకి సేవ కార్యక్రమం





**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ.ఆంజనేయ స్వామీ ఉత్సవంలో భాగంగా ఘనంగా పల్లకి సేవ కార్యక్రమం, మంగళ వాద్యాల తో, పూజారుల మంత్రాల ఉచ్చారణ,లతో గ్రామస్థుల భజన పాటలు,భగవంతుని నామస్మరణ లతో గ్రామంలోని విదీలలో ఘనంగా పల్లకి సేవ కార్యక్రమం జరిగింది.ఈ సేవ లో గ్రామస్తులు పాల్గొని,భగవంతుని నామస్మరణ చేసుకుంటూ పుణితులైనారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ,స్వామీ వారికి,నది నీళ్లతో అభిషేకం చేసి,తమలపాకు స్వామీ వారిని అలం కరించి,వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడారం జాతర అభివృద్ధి కి 150 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మంత్రి సీతక్క గారికి ధన్యవాదములు

**సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్**



2026 జనవరి 28 నుండి 31 వరకు జరిగే మేడారం జాతర అభివృద్ధి కి 150 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన పంచాయతీ రాజ్ గ్రామీనాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి కి ప్రత్యేక ధన్యవాదములు అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ తెలిపారు చెర్ప రవీందర్ మాట్లాడుతూ మా మేడారం ప్రాంతం అంటే మంత్రి సీతక్క గారికి ప్రత్యేక అభిమానం అని, సమ్మక్క సారలమ్మ దేవతలు అంటే ఎక్కువ భక్తి, నమ్మకం అని తల్లుల దీవెనల తోనె అక్క గారు మంత్రి అయ్యారు అనే నమ్మకం తో ఈ ప్రాంతం లో శాశ్వత అభివృద్ధి కొరకు భవిష్యత్తు లో గుర్తు ఉండేలా నిధులు మంజూరు చేయించారు అని ఇంకా ఏమైనా సమస్య లు ఉంటే ఇంకొన్ని భవిష్యత్తు లో మంజూరు చేసే అవకాశం ఉంది అని, అధిక నిధులు కేటాయించేలా చొరవ చూపిన మంత్రి సీతక్క గారికి ఈ ప్రాంతం రుణపడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెర్ప వీరమోహన్ రావు, పులి గోపాల్ తదితరులు పాల్గొన్నారుద

# నూతన గ్రంథాలయాల భవనాల నిర్మాణానికి సహకరించండి

**- కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు**



**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 23)** జిల్లాలోని చంద్రు గొండ దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథా లయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీర బాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారని చెప్పారు. వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథంలో సాగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించు కుందామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి,మండల నాయకులు వాసం శ్రీను,చిన్ని,చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్, చిట్టిబాబు, పగడాల రాంబాబు,అత్తులూరి రాంబాబు మాజీ సర్పంచ్,శివ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు నిర్మాణ భూమిపూజ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు**
**రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం**









**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్23:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కొందూర్ మండలంలో స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే శంకర్ నేతృత్వంలో గతంలో ఇక్కడ శంకుస్థాపన చేశారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా నిర్మాణం కోసం తొలి భూమి పూజ కార్యక్రమాలను చేపట్టారు. వేద మంత్రాల సాక్షిగా పూజలు నిర్వహించారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఇప్పటికే మొదటి విడత కింద రాష్ట్రంలో 19 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ప్రభుత్వం ప్రారంభించగా, రెండో విడత కింద రాష్ట్ర వ్యాప్తంగా 26 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ స్కూల్ మంజూరుతో పేద, మ ధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుంది. సుమారు రూ.200 కోట్ల నిధులతో త్వరలోనే స్కూల్ నిర్మాణ పనులు చేపట్టబోతున్నారు. 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారు.

# రైతులకు రబి సీజన్ బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి...

**సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి**



**గోవిందరావుపేట, ఆగస్టు 23:-** రబీలో రైతులు పండించిన ధాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెబుతూ రైతాంగం సమస్యలు పరిష్కరించడం లో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలైనా రబీ సీజన్ బోనస్ డబ్బులు నేటి వరకు చెల్లించలేదని ఆయన ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాలతో ధాన్యం దిగుబడి తగ్గి పెట్టబడులు రాని పరిస్థితి ఏర్పడిందని అన్నారు . రైతులు వ్యవసాయానికి పెట్టుబడులు పెరిగాయని దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులను ఆదుకుంటామని ప్రగాల్బాలు పలికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయని విమర్శించారు. రవి సీజన్ పూర్తయి రెండు నెలలు గడిచిన నేటి వరకు బోనస్ డబ్బులు చెల్లించడంలో ఎందుకు ప్రభుత్వం తాత్సారం చేస్తుందో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బోనస్ డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతమని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్,తీగల ఆగిరెడ్డి ,కడారి నాగరాజు, కోటే కృష్ణారావు, ఖ్యాతం సూర్యనారాయణ, కన్నోజు సదానందం, కాపకోటేశ్వరరావు, గుండు లేనిన్,గోపిశెట్టి ఐలయ్య, ఉపేంద్ర చారి, వంక నాగేష్,అజ్మీర సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో పూజలకు హాజరైన రాజ్ కుమార్ రెడ్డి





**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్:**నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రావణమాస శాశ్వత రుద్రాభిషేకం-స్వామివారి కల్యాణ మహోత్సవ వేడు కలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్స వాలకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి.ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఉత్సవాలకు హాజరయ్యారు. అంతకుముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం దేవాలయ నిర్వాహ కులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాల య అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోట్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్,శరణయ్య,గణేష్, చెన్ను,ఫౌండేషన్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.బాపన్ పల్లి గ్రామంలోని భీమ శంకర దేవాలయ జరిగిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం నిర్వాహకు లు, గ్రామస్థులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు.

# ఆడుకునే పిల్లల ప్రాణాలతో ఆడుకుంటున్న శునకాలు

**నిలపురి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాలుడు**
**బాలుడి కి సహాయం అందించాడంటూ కన్నతండ్రి ఆవేదన**
**మనుషుల ప్రాణాలతో అటడుకుంటున్న శునకాలు**
**ఒక్కోవిదికి ముప్పైకి పైగా శునకాలు**
**ఈ శునకాలు బెడద తప్పేదెప్పుడు**
**ఇప్పటికే బూర్గుల గ్రామం లో చాలా సంఘటనలు**
**ఏడవ వార్డు లో బాలుడిపైన కుక్కల దాడి**
**ఇంట్లో పడుకున్న బాలుడిపైన శునకాలు దాడి**
**నివు బయటకు రాకపోతే నేనే ఇంట్లోకి వస్తానంటున్న గ్రామ సింహాలు**



**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 23:**రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర మండలం బూర్గుల గ్రామం లో శునకాల బెడద రోజురోజుకు పెరుగుతుంది పిల్లలు ఇంట్లోనుంచి బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురువతునారు ఈ కుక్కల బెడద తప్పేదెప్పుడు మహా ప్రభు అని దేవులను ప్రార్థిస్తున్నారు గ్రామం లోని ఏడవ వార్డులో నీ దినేష్ చారి కొడుకు వశిష్ఠ ఇంట్లో పడుకున్నాడు బయటనుంచి కుక్కలు పోట్లాడుకుంటూ ఇంట్లోకి వెళ్ళి పడుకున్న పిల్లవాడిని కరవడం చాలా బాధాకరం అని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఇంట్లో పడుకున్న పిల్లవాడిని కారవడం ఏంటి అని తండ్రి కన్నీరు మున్నీరు అవుతున్నాడు ప్రస్తుతం పిల్లవాడు వశిష్ఠ నీలపురి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ఈ శునకాల భాదనుంచి మమల్ని బయట పడేయండి అంటూ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు రోడ్ల మీద వచ్చే టప్పుడు పోయేటప్పుడు కొత్త మనుషులను కొత్తవాలను చూసి మొరిగే కుక్కలు డైరెక్ట్ ఇంట్లో పడుకున్న మనుషులను కరిసే స్థాయికి వెళ్ళాయి అని గ్రామ ప్రజలు ముక్కు మీద వెలుసుకుంటున్నారు ఈ విషయం పై సంబధిత అధికారులు స్పందించ కుక్కల బాధ నుంచి విముక్తి కలిగించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు గాయపడిన పిల్ల వాడికి సహాయం అందించాలని కోరుకుంటున్నారు.

# కార్మికులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కార్మి కులు తప్పనిసరిగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలి**
**రంగారెడ్డి జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రావు,**

**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, ఆగస్ట్ 23.**కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మికులు తప్పనిసరిగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బచ్చలకూర స్వామి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో శని వారం మండల పరిధిలో భవన నిర్మాణ కార్మిక సంఘాల మహా సభలను బుద్వేల్,శివరాంపల్లి యూనియన్లు, బచ్చలకూర స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ డబ్ల్యూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్ రామ్మోహన్ రావు హాజరైయ్యారు. ప్రతి కార్మికుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని బిల్డింగ్ రంగంలో పనిచేసే కార్మికులు తప్పనిసరిగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోవాలని చెప్పి అలాగే కార్మికుల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ మహాసభ సందర్భంగా బుద్వేల్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా శ్రీపాల్ రెడ్డి, కార్యదర్శి జూట్కూర్ మన్యం, కోశాధికారి కప్పేట రాజు,ఉపాధ్యక్షులు యాదయ్య, రంగస్వామి, చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిలు నర్సింగ్, ఈరపోగు స్వామి, వినయ్ కుమార్, మహిళ ఉపాధ్యక్షురాలు కవిత, కప్పెట రాధ లను ఎన్నుకోవడం జరిగింది.అలాగే శివరాంపల్లి నూతన కమి టీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా పి శ్రీనివాసు, కార్య దర్శిగా రెక్యా నాయక్, కోశాధికారిగా కుక్కల శంకర్, ఉపాధ్య క్షులుగా రామేశ్వరం అరవింద్, ఆకుల యాదయ్య, వేముల సత్యం, నేనావతు తిరుపతి, సహాయ కార్యదర్శిలుగా కల్కివాయి ప్రభాకర్, బానోతు శంకర్, ఆకుల చంద్రకళ, కావలి అమృత, లను ఎన్నుకోవడం జరిగింది.మరొక మహాసభ వట్టేపల్లి, ఉడెం గడ్డ లో వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సభా నంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా రామ్ గౌడ్ బాబు,కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు సతీష్,కోశా ధికారి చాంద్ పాషా, గౌరవ అధ్యక్షులు అక్రమ్, రహీములను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, బుగ్గయ్య,గడ్డి యాదయ్య,తిమ్మప్ప గోనెల బాలస్వామి జయేందర్, సావిత్రమ్మ, ఆంజనేయులు, మొదలగు కార్మికులు పాల్గొన్నారు.


# గంధసిరి బొందయ్య గౌడ్ కి నివాళులర్పించిన మర్రి రంగారావు - చిలువేరు సమ్మి గౌడ్



**నమస్తే భారత్ :-కేసముద్రం :**మహబూబాబాద్ కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గంధసిరి బొందయ్య మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు పి ఏ ఎస్ సి చైర్మన్ మర్రి రంగారావు,గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, మాజీ ఎంపిటిసి కోతి కొమురయ్య, వర్దెల్లి బాబు,అంబాల మురళి,కోతి వెంకటరమణ, మునికుంట్ల కన్నయ్య, వర్దెల్లి రాజు,గిరగాని శ్యామ్,చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి...

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్







**నమస్తే భారత్ (ప్రతినిధి ప్రశాంత్ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఆగస్టు 23)** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించు కోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన,డిపిఓ చంద్రమౌళి,డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు...

# కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆకాలమరణం బాధాకరం

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**నమస్తే భారత్ , రాజేంద్రనగర్, ఆగస్ట్ 23.** కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మేధావి సిపిఐ అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం చెందడం దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు.నేడు శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులతో కలిసి జంగయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి విద్యార్థి యువజన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ విప్లవా ల వైపు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించి సిపిఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ ఎంపీగా ప్రజలకు సేవ చేసిన మహా నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ఇలాంటి విప్లవ నాయకులను కోల్పోవడం ప్రజా పోరాటాలకు ఉద్యమాలకు నష్టం కలిగిస్తాయి సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగించడానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.నివాళులు అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పుస్తకాల నర్సింగరావు పానుగంటి పర్వతాలు కే రామస్వామి ఓరుగంటి యాదయ్య టి రామకృష్ణ బుద్ధుల జంగయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం ఆర్ యాదగిరి పల్నాటి యాదయ్య ఎం ఏ రియాజ్, నరసింహారెడ్డి, చందు యాదవ్, సత్తిరెడ్డి, ఆనంద్ గౌడ్, పా లమాకుల శ్రీశైలం, మంజుల, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నగదు మోసం చెయ్యడానికి కొత్త ట్రెండు కనిపెట్టిన దొంగల ముఠా

### గూగుల్ పే లో నకిలీ మెసేజ్ చూపించి నగదు మోసం కిరాణా దుకాణ యజమానులు. ఇలాంటి దొంగలతో జాగ్రత్తగా ఉండాలన్న, ఎస్సై శ్రీకాంత్




**నమస్తే భారత్ ఆగస్టు 23 తలకొండ పల్లి:**రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి ఎస్సై ఎ. శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం నాడు తలకొండ పల్లి మండల కేంద్రంలో ఓం శ్రీ సాయికిరణ్ షాపు వద్దకు గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వెళ్లి గూగుల్ పే ద్వారా 2000 రూపాయలు అమౌంటు పంపిస్తాం మాకు నగదు రూపంలో ఇవ్వండి అని. కిరాణా దుకాణం యజమాని కటికెల రవీందర్ కి చెప్పి తన ఫోన్ ట్రాన్సాక్షన్? చూపించడంతో బురిడీ కొట్టించిన దొంగలు . అది నిజమని నమ్మి వాళ్లకు 2000 రూపాయలు నగదు ఇచ్చిన షాప్ యజమాని కటికెల రవీందర్.. తర్వాత నగదు జమ కాలేదు అని తన ఫోన్ లో హిస్టరీ చెక్ చెయ్యగా అందులో డబ్బులు రాకపోవడంతో. మోసపోయాను అని తెలుసుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా .కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఎస్ఐ ఆదేశాల మేరకు వెంటనే క్రైమ్ కానిస్టేబుల్ బి. జాషువా. దగ్గరలో ఉన్న సిసి కెమెరాలు తనిఖీ చేయగా నిందితులు చుక్కాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు.ముగ్గురు కలిసి కిరాణా షాపులే టార్గెట్ చేసుకొని గత కొన్ని రోజుల నుంచి గూగుల్ పే లో రిక్వెస్ట్ అమౌంట్ పంపి ఫేక్ ట్రాన్సాక్షన్ చూపించి చాలా మందిని మోసం చేశారని విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. చుక్కాపూర్ గ్రామానికి చెందిన దాసరి మహేష్, బేగరి నాని ఆమనగల్లు కుచెందిన వద్యవత్ పవన్ అనే ముగ్గురు వ్యక్తుల నుంచి నగదు 2000 రూపాయలు మరియు మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని. రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరిం చిన ఎస్ఐకె. శేఖర్,క్రైమ్ కానిస్టేబుల్ బి.జాషువా,కానిస్టేబుల్ శ్రీనివాస్, నిరంజన్‌నాయక్,సంజీవరెడ్డిలనుఎస్సై అబినందించారు.

# దళిత అనాథ, వెంకంపాడు గ్రామ వాసి కి డాక్టరేట్ ప్రదానం



**నమస్తే భారత్ :-మరిపెడ :**ఇస్రో చైర్మన్ డా.నారాయణన్, ఓయూ వీసీ యం. కుమార్ చేతుల మీదుగా పి..హెచ్. డి పట్టాను వెంకంపడు వాసి డా. తప్పట్ల నరేందర్ అందుకున్నారు. మంగళవారం, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరైన 84వ ఓయూ స్నాతకోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్రం శాఖ లో తెలంగాణ రాష్ట్రంలోని పవిత్ర వనాలలో మొక్కల వైవిధ్యం మరియు పరిరక్షణ పద్ధతుల అధ్యయనాలు అనే అంశం పై సహాయ ఆచార్యులు డా.వెంకటరమణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగానూ ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం డాక్టరేట్ అందజేసింది. పరిశోధన సమయంలో పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సు లలో పాల్గొని పరిశోధన పాత్రలు సమర్పించారు.మరిపెడ మండలం వెంకంపాడు గ్రామ వాసి తప్పట్ల ఇద్దమ్మ మైసయ్య (లేట్) కుమారుడు తప్పట్ల నరేందర్ (పదవ సంతానం, చిన్న కుమారు) 1 నుండి 5వ తరగతి వరకు వెంకంపాడు ప్రాథమిక పాఠశాలలో, 6 నుండి 7 వరకు సీతారాంపురంబి బంగ్లా, ఉన్నత పాఠశాల, 8 నుండి 10వరకు జడ్.పి.హెచ్.ఎస్ నరసింహుల పేట లో విద్యాభ్యాసం పూర్తి చేశారు. తర్వాత సూర్యాపేట లో ఇంటర్, పాల్వంచ లో డిగ్రీ పూర్తి చేసి, ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్ వనపర్తి లో పీజీ , తాజాగా ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి పూర్తి చేశారు. విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ లోనే గడిచిపోయింది. అంతేకాకుండా పీజీ చదువుతున్న సమయంలోలో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. బాల్యదశలో ఉన్నప్పుడు తల్లితండ్రులను కోల్పోవడం వలన విద్యాభ్యాసం సమయం లో డా. టి. నరేందర్ అనేక కష్టాలను ఎదుర్కొన్నడూ. తన విద్యాభ్యాసం కర్చులకోసం ఇతను హైదరాబాద్ లో హొటల్ లలో గిన్నెలు కడిగి , కొబ్బరి బొండాలు అమ్మి, ఊర్లో పశువుల దగ్గరికి పోయి ( బర్లకాడి పోరాడు అని పిలిచేవారు కొంతమంది ఊర్లో), మేస్త్రి పనికి పోయి వివిధ రకాలు గా కష్టాలను భరించి , హాస్టల్ లో ఉన్నప్పుడు పండగ సెలవులు వచ్చినప్పుడు ఎక్కడికి పోవలో తెలియక సెలవులు అయిపోయే వరకు అన్నలు వదినల, అక్కలు – భావల దగ్గరికి పోయి కాలం వెళ్లతిసేవాడు. అప్పుడప్పుడు అక్కలు బావలు అన్నలు వదినండ్లు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసేవారు.తప్పట్ల నరేందర్ డాక్టరేట్ పొందిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటి , ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. కాశిం, ప్రొ. లక్ష్మీకాంత్ రాథోడ్ పాలమూరు.విశ్వవిద్యాలయం ఫార్మర్ వైస్ ఛాన్సలర్ మరియు అక్కలు బావలు, అన్నలు వదినండ్లు, మేన కోడళ్ళు అల్లుళ్ళు, మనమరాల్లు మనమండ్లు, కూతుర్లు కొడుకులు మరియు బంధు మిత్రులు అభినందనలు తెలియజేశారు.ఇంత కటికపేదరికం అనుభవించి ఒక దళిత అనాధ డాక్టరేట్ పొందటం తో వెంకాంపాడు గ్రామం లో సంబరాలు అంబరాన్ని తాకాయి, గ్రామ ప్రజలు మిఠాయిలు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. వెంకన్న తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు

### -సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్




**నమస్తే భరత్ :** ఒక తరం నిరంతరం కమ్యూనిజం కోసం పోరాడిన వ్యక్తి కమ్యూనిస్టు పార్టీ యోధుడు మార్క్స్ ఇజాన్ని ఆవహించిన గొప్ప మేధావి మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు అని భారత కమ్యూనిస్ట్ పార్టీ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు నిజాంపేట్లో వారి ఫొటోకు పువ్వులమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతు కమ్యూనిస్టు సూత్రాలని పటించిన అనుభవశాలి నేటి తరం యువతకు మార్గదర్శకుడు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అని అన్నారు. నీ మాట నేటి తరానికి ఒక తూట అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా అలాగే సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి పని చేశారు అని అన్నారు. రెండుసార్లు ఉమ్మడి నల్గొండ ఎంపీగా చేసి నిరంతరం పేద ప్రజలకు కోసం సమసమాజ స్థాపన కోసం పోరాటం చేసిన యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం కమ్యూనిజానికి తీరని లోటు అని అన్నారు. వారి ఆశయాసాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, విప్లవ వీరుడా అందుకో విప్లవ జోహార్లు అని అన్నారు . ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ యాదయ్య, టి.దస్తగిరి, శ్రీను, తరుణ్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లు సుభాష్ రెడ్డి భౌతికాయానినికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లు సుభాష్ రెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా శనివారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి, భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓంటికొమ్ము యుగంధర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, టౌన్ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి,అలువాల ఉపేందర్ ప్రజాపతి, నల్లు శ్రీకాంత్ రెడ్డి, అఫ్జల్,దేవరశెట్టి లక్ష్మీ నారాయణ,గుండగాని వెంకన్న(మాజీ వార్డు మెంబర్),ముదిరెడ్డి లక్ష్మారెడ్డి,భాషిపంగు రవికాంత్,గంధసిరి భిక్షపతి, బోర గంగయ్య,సురేష్,వెలమ రెడ్డి వెంకట రెడ్డి,దూగుంట్ల వెంకన్న, పాషా,జానీ, ముదిరెడ్డి నవీన్ రెడ్డి,సృజన్ తదితరులు.పాల్గొన్నారు

# మరిపెడ లో సుభాష్ రెడ్డి నివాళులు అర్పించిన

### మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు.సత్యవతి రాథోడ్



**నమస్తే భారత్ :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ, మరిపెడ మండల కేంద్రంలోని కార్గిల్ సెంటర్ కి చెందిన నల్లు సుభాష్ రెడ్డి మరణించగా, నేడు వారి నివాసానికి చేరుకొని సుభాష్ రెడ్డి బౌతికాయనికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి,డోర్నకల్ మాజీ శాసన సభ్యురాలు,సత్యవతి రాథోడ్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మన్యు ప్యాట్నీ,బొడ శ్రీను నాయక్,కొంపల్లి వేణుగోపాల్ రెడ్డి,బొమ్మకంటి వెంకట్ గౌడ్,మెట్టు మధు తదితరులు పాల్గొన్నారు

# స్త్రీని ఓ శక్తిగా కొలిచే విధానమే బోనాల ఉత్సవాలు

### తెలంగాణ బోనాలకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ విట్యాల గ్రామంలో మైసమ్మ, పోచమ్మ బోనాలలో పాల్గొన్న రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు







**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్23:**స్త్రీని ఓ శక్తిగా, ఓ దేవత మూర్తిగా కొలుస్తూ భక్తి భవనతో నిర్వహించే ఉత్సవాలే మన తెలంగాణ బోనాల ఉత్సవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలంలో విట్యాల గ్రామంలోని మైసమ్మ, పోచమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బోనాల ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. ప్రతి యేటా తెలంగాణ వ్యాప్తంగా ఆషాడం, శ్రావణ మాసాలలో గ్రామదేవతలను ప్రత్యేకంగా పూజిస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాల పర్వదినాన్ని నిర్వహించుకోవడం మన తెలంగాణ సాంస్కృతికి నిదర్శనమని అన్నారు. స్వరాష్ట్రం ఏర్పాటు అనంతరం బోనాల ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, ప్రపంచ స్థాయిలో తెలంగాణ బోనాలకు ప్రత్యేక స్థానం ఉందని అభిప్రాయపడ్డారు. అమ్మవారి దయవల్ల పాడిపంటలు పుష్కలంగా పండాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. బోనం అంటేనే మన ఆడబిడ్డ, మన ప్రకృతికి సూచిక అని, మన మహిళలను గౌరవించుకునే విధానం మన తెలంగాణలో గొప్పగా ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ జయశ్రీ చంద్రశేఖర్, నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, రంగయ్య గౌడ్, బిశ్వ రామకృష్ణ, పల్లె శ్రీనివాస్ రెడ్డి, నగరం శ్రీనివాస్, ఒగ్గుల రవి యాదవ్, కిరణ్ కుమార్ గౌడ్, రవి నాయక్, రాజు నాయక్, రాజు, శ్రీరాములు, వాహబ్, మైను, శంకర్, జవాజీ రమేష్, జవాజీ శంకర్, నర్సింలు, పూర్య నాయక్, వెంకట్ నాయక్, ఆర్. నర్సింలు, రాఘవేందర్, జనార్దన్, ప్రశాంత్, కె. రామచంద్రయ్య తదితరులు గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# బిగ్ టీవీ "లైవ్ ఫోక్ నైట్ - 2025" కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్







**నమస్తే భారత్ షాద్ నగర్ ఆగస్ట్ 23:** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం లో బిగ్ ఫోక్ నైట్ 2025 పేరిట బిగ్ టీవీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఇప్పటివరకు చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో జానపద పాటలకు గుర్తింపు కలిగేలా ఈ కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి,తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్యేలు కిరణ్మయి,పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



జోగులాంబ గద్వాల: ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీసులపై తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తమ కార్యాలయానికి నోటీసులు పంపారని.. వాటిని తమ పీఏలు తీసుకున్నారని తెలిపారు. తాను ఇంకా నోటీసులో ఏం ఉందో చదవలేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది అవాస్తవమని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పుకొచ్చారు.తనని నమ్ముకున్న ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తన అడుగుటు ఉంటాయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివరించారు. చట్టాలను గౌరవించే వ్యక్తిని.. చట్టానికి లోబడి నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న గౌరవిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తనకి బీఆర్ఎస్ నేతలతో సహ సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్ అంటే అపారమైన గౌరవం ఉందని తెలిపారు.సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీసుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశించిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడ తారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలు తామ ు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

# సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలవండి డిప్యూటీ సీఎంకు కేటీఆర్ లేఖ




హైదరాబాద్: సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు ఆత్మహత్యలే శరణ్యంసిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.హైకోర్టు ఆదేశాలతో పెరిగిన భారంకుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ–3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు.ఆర్థిక ఇబ్బందుల్లో సీఈఎస్ఎస్‌పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో–ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నదని కేటీఆర్ తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు.తక్షణ చర్యలు అవసరంనేత కార్మికులను ఆదు కోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సి డీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# పీఎస్ ఎదుట సహస్ర తల్లి ప్రశ్నల వర్షం



హైదరాబాద్ : క్రికెట్ బ్యాట్‌ను దొంగిలించేందుకు వచ్చి సహస్రను చంపేసినట్లు పదో తరగతి బాలుడు అంగీకరించినట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. సహస్ర హత్య కేసు విషయాలను ఇవాళ సైబరాబాద్ సీపీ మీడియాకు వెల్లడించారు.సహస్ర తమ్ముడి బ్యాట్ బాగుందని, దాన్ని ఎలాగైనా దొంగిలించాని పదో తరగతి బాలుడు ప్లాన్ చేసుకున్నారు. దీంతో ఓ ప్రణాళిక ప్రకారం.. ఈ నెల 18న సహస్ర పేరెంట్స్ ఇంట్లో లేని సమయంలో లోపలికి ప్రవేశించాడు. ఆ సమయంలో సహస్ర టీవీ చూస్తోంది. ఇక కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను తీసుకెళ్లేందుకు టెన్త్ విద్యార్థి మెల్లిగా అక్కడికి వెళ్లాడు. కానీ బ్యాట్ తీసుకెళ్తున్నట్లు శబ్దం రావడంతో.. అతన్ని సహస్ర గమనించి గట్టిగా కేకలు వేసింది. అతని చొక్కా పట్టుకుని నిలదీయగా.. వెంటనే బాలికను బెడ్రూమ్‌లోకి తోసేసి కత్తితో పొడిచి చంపాడు. ఇక ఏమీ తెలియనట్లు ఇంట్లో నుంచి బయటకు వచ్చి.. దొంగచాటుగా తన ఇంటికి వెళ్లాడు. అక్కడ తండ్రి, సోదరీమణుల కంటపడకుండా మెల్లిగా బాత్రూమ్‌లోకి వెళ్లి స్నానం చేసినట్టు నటించి రక్తపు మరకలతో కూడిన బట్టలను వాషింగ్ మెషీన్‌లో వేసినట్లు పోలీసులు తెలిపారు.ఇక సహస్రను హత్య చేసిన రోజే అతని తల్లికి అనుమానం వచ్చింది.మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేది కాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు. ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలి.' అని సహస్ర తల్లి వాపోయింది.ఆందోళన తీవ్రతరం కావడంతో సహస్ర తల్లిదండ్రులని, కుటుంబ సభ్యుల్ని పోలీసులు మరో ప్రాం తానికి తరలిస్తున్నారు. నిరసనతో మూసాపేట్ నుంచి జేఎన్టీయూ వరకు భారీగా ట్రాఫిక్ జాం అయింది. సహస్ర తల్లిదండ్రులు, ఆందోళనకారులతో పోలీసులు చర్చిస్తున్నారు. కచ్చితంగా న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో సహస్ర కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.ఇలా ఉంటే, సహస్ర తండ్రి కృష్ణ సంచలన ఆరోపణలు చేశారు. 'క్రికెట్ బ్యాట్ కోసం కాదు, ఇంట్లోని డబ్బు కోసమే బాలుడు వచ్చాడు. అదే రోజు అడిగితే తనకేమీ తెలియదని చెప్పాడు. రెండో రోజు, మూడో రోజు కూడా అడిగితే.. నువ్వే నన్ను పట్టించేటట్టు ఉన్నావని నిందితుడు తల్లిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. హత్య చేసిన తర్వాత కత్తి బయటపడేసి, టీషర్ట్ కప్పుకుని లోపలికి వెళ్లాడని, అనంతరం బాత్రూమ్‌లో స్నానం చేసి ఆ బట్టలు వాషింగ్ మిషన్‌లో వేసినట్లు వివరించారు. అయితే రెండు నెలల క్రితం నిందితుడి వద్ద ఓ మొబైల్ కనిపించిందని, ఎక్కడిది అని తల్లి అడిగితే సమాధానం చెప్పలేదని ఆమె పోలీసులకు తెలిపినట్లు పేర్కొన్నారు.నిందితుడు సరిగ్గా పాఠశాలకు వెళ్లేవాడు కాదని, ఇంట్లోనే ఉంటూ నిత్యం ఓటీటీ క్రైమ్ సినిమాలు చూసేవాడని పేర్కొన్నారు. ఇక ఈ నెల 18వ తేదీన ఉదయం 11.30 గంటలకు కుందేల్ కూడా చనిపోయిందని, ఆ స్టోరీ కూడా నిందితుడు వివరించాడన్నారు. సహస్ర ఇంటికి నిందితుడు పలుమార్లు వెళ్లాడని, డోర్ లాక్ చేయరన్న విషయం తెలిసే ఆ రోజు దొంగతనానికి వెళ్లాడని పోలీసుల విచారణలో తేలింది.

# ఆ ప్రాజెక్ట్‌కు నిధులు విడుదల




హైదరాబాద్ : మూసీ నది ప్రక్షాళనకు తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ నగర శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కుఈ ఆర్థిక సంవత్సరంలో రూ.375 కోట్ల నిధులు కేటాయిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగే అవకా శాలు మెరుగయ్యాయి. ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లోని అనధికారిక నిర్మాణాలను తొలగించి, నదిలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా.. నదికి అందాన్ని తీసుకరావడానికి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ.4,100 కోట్ల రుణానికి ఆమోదం లభించడం ప్రాజెక్టుకు మరింత బలాన్ని చేకూర్చింది.నది రెండు వైపులా రోడ్లు, సైకిల్ ట్రాకులు..ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా నది రెండు వైపులా రోడ్లు, సైకిల్ ట్రాకులు, వాకింగ్ పాథ్‌లు, పార్కులు, పచ్చని ప్రదేశాలు ఏర్పాటు చేయనున్నారు. మూసీ నీటిలో కలిసే మలినాలు, వరద నీటిని వేరు చేయడానికి ఇంటర్‌సెప్టర్ ఛానెల్ నెట్‌వర్క్ నిర్మాణం చేపడుతున్నారు. దీని ద్వారా నది శాశ్వతంగా పరిశుభ్రంగా ఉంచే అవకాశం ఉంది. రాష్ట్ర అభివృద్ధిలో మూసీ ప్రక్షాళన కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు చెప్పుకుంటూ వస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపును పొందుతుందని ఆయన అన్నారు. మూసీ శుభ్రతతో నగర వాతావరణం మెరుగవడమే కాకుండా.. పర్యాటక రంగానికి కూడా ఇది కొత్త అవకాశాలను తెచ్చిపెడుతుందని సీఎం వ్యాఖ్యానించారు.పర్యావరణ నిపుణులు కూడా ఈ ప్రయత్నాన్ని స్వాగతిస్తున్నారు. శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించే ఈ శుభ్రత, సుందరీకరణ కార్యక్రమం ద్వారా ప్రజలకు విశ్రాంతి, వినోదం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేలా మారుతుందని వారు చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే.. భవిష్యత్తులో మూసీ హైదరాబాదుకు ఒక ప్రతీకగా నిలుస్తుందని నిపుణుల వేస్తున్నారు. వీటితో పాటు.. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# హైడ్రా భవిష్యత్ ప్రణాళిక ఒకటి రెండేళ్లకు పరిమితం కాదన్న కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్ : హైదరాబాద్‌లో భూముల క్రయ విక్రయాల విషయంలో ఇప్పుడు హైడ్రా పేరు తప్పనిసరిగా వినిపిస్తోంది. ఒక స్థలం, ఫ్లాట్ లేదా భవనం కొనుగోలు చేసే సమయంలో అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నా.. "హైడ్రా అప్రూవల్ ఉందా?" అనే ప్రశ్నను కొనుగోలు దారులు తప్పనిసరిగా అడుగుతున్నారు. దీని ద్వారా హైడ్రా ప్రభావం ఎంత విస్తృతమైందో అర్థమవుతుంది. అక్రమ నిర్మాణాలను కూల్చడమే కాకుండా, చెరువుల ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలో భవనాల నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "హైడ్రా ఒక తాత్కాలిక చర్య కాదు.. ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాల వరకు ఉండి వెళ్లిపోయేది కాదని స్పష్టం చేశారు. దాదాపు వందేళ్ల ముందుచూపుతో ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆరు చెరువులను అభివృద్ధి చేస్తున్నాం. గతంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పేరుతో కొందరు ఆక్రమణలు చేసేందుకు ప్రయత్నించారు. వాటిని సాంకేతిక ఆధారాలతో గుర్తించి ఎఫ్‌టీఎల్ సరిహద్దులు ఖరారు చేస్తున్నాం" అని తెలిపారు. చెరువుల వద్ద భూముల ధరలు కోట్లు పలుకుతున్న నేపథ్యంలో ఆక్రమణలు పెరుగుతున్నా.. హైడ్రా వాటిని అడ్డుకుంటోందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో నాలాలను కూడా అధికారికంగా నోటిఫై చేయడం ప్రారంభమైందని కమిషనర్ వివరించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా ప్రజల భద్రత, ప్రభుత్వ భూముల రక్షణే హైడ్రా ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఓఆర్ఆర్ పరిధిలోని అన్ని చెరువులకు సంబంధించి తుది నోటిఫికేషన్ జారీ చేసే ప్రక్రియ ఈ ఏడాదిలో పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు.గత ఏడాది కాలంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ హైడ్రా వెనక్కి తగ్గలేదని.. కూకట్‌పల్లి నల్ల చెరువు పునరుద్ధరణ దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. నగరంలో వరదల సమస్య తగ్గించడంలో.. పర్యావరణాన్ని కాపాడడంలో, ప్రజలలో నమ్మకం పెంపొందించడంలో హైడ్రా కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టమైంది. ఈ ఏడాది బతుకమ్మ వేడుకలను బతుకమ్మ కుంటలో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ పరిసర ప్రాంతాలను ఇటీవల కమిషనర్ సందర్శించారు. చుట్టూ గ్రీనరీ ఉండాలని అధికారులను ఆదేశించారు.

# యూరియా కొరత అధిగమించేందుకు సర్కార్ చర్యలు




హైదరాబాద్: రాష్ట్రంలో గతకొన్ని రోజులుగా యూరియా సమస్య హాట్ టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించడంలేదని అధికార పార్టీ ఆరోపిస్తుంటే.. మరో పక్క రాష్ట్ర బీజేపీ నేతలు అలాంటిదేమీ లేదని కొట్టిపడేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రంగంలోకి దిగారు. యూరియాను ఎప్పటికప్పుడు సరఫరా కేంద్రాలకు తరలించేలా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.కొన్ని జిల్లాల్లో లారీ అసోసియేషన్స్ మధ్య ఏర్పడిన పోటీతో యూరియా రవాణా నిలిచిపోవడంతో.. ట్రాన్స్‌పోర్ట్ సమస్యను స్వయంగా మాట్లాడి పరిష్కరిస్తున్నారు మంత్రి తుమ్మల. రామగుండం యూరియా ఫ్యాక్టరీతోనూ మంత్రి నిరంతర సంప్రదింపులు జరుపుతున్నారు. శనివారం రామగుండం ఫ్యాక్టరీ ఎండీని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలవనున్నారు. కాగా, సాంకేతిక సమస్య కారణంగా రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఉత్పత్తి ప్రారంభం అయితే యూరియా సమస్య కొంతైనా తీరే అవకాశం ఉందని సర్కార్ భావిస్తోంది.

# సురవరం సుధాకర్ రెడ్డి మృతిపట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి



హైదరాబాద్: సీపీఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన మరణం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగారని, వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారని గుర్తు చేసుకున్నారు. రెండు సార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకున్ని కోల్పోయామని సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సుధాకర్ రెడ్డి మృతిపట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. రెండు సార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకున్ని కోల్పోయామని మంత్రి తన బాధను వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అలాగే.. సుధాకర్ రెడ్డి మరణం పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. దేశ రాజకీయాలలో ఆయనది చెరగని ముద్ర అని కొనియాడారు. నిబద్ధత, క్రమశిక్షణ, నిజాయతీ ఆయన సొంతమని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటూనే అందరితో కలిసి పనిచేసిన అజాతశత్రువు సుధాకర్ రెడ్డి అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు

# హైదరాబాద్‌లో మరో ట్యాంక్ బండ్ - పర్యాటక ప్రాంతంగా మారనున్న నల్లచెరువు




హైదరాబాద్: కూకట్‌పల్లిలోని చెరువు విస్తీర్ణం రెవెన్యూ రికార్డుల ప్రకారం 28 ఎకరాలు. కానీ మొత్తం ఆక్రమణదారుల కబ్జాలకు గురైంది. దాదాపు 12 ఎకరాలు ఆక్రమించి షెడ్లు, ఇతర నిర్మాణాలు చెరువులోనే చేశారు. మిగిలిన ప్రాంతంలో చెత్త, నిర్మాణ వ్యర్థాలను వేసి మొత్తం అస్తవ్యస్థంగా మార్చేశారు. దీంతో వర్షం వస్తే చాలు వరద వెళ్లేందుకు మార్గం లేక చెరువుకు పైన ఉన్న బస్తీలు మునిగేవి. ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు నానా తిప్పలు పడేవారు. ఇంత జరుగుతున్నా, కారణాలు తెలిసినా కానీ చెరువు ఆక్రమణల జోలికి మాత్రం ఎవ్వరూ వెళ్లలేదు. ఇది ఏడాది క్రితం మాట.బోటు షికారు కోసం ఏర్పాట్లు : ప్రస్తుతం ఆక్రమణలను పూర్తిగా తొలగించారు. చెరువు విస్తీర్ణాన్ని సుమారు 28 ఎకరాలకు తీసుకువచ్చారు. చెరువులో వేసిన నిర్మాణ వ్యర్థాలను తొలగిం చడంతో పాటు అదనంగా 4 మీటర్ల లోతులో పూడికతీత పనులను చేపట్టారు. దీంతో ఆ ప్రాంత ంలో జలకళ సంతరించుకుంది. బోటు షికారు ఏర్పాట్ల కోసం సన్నాహాలు చేస్తున్నారు. మరో ట్యాంక్‌బండ్ తరహాలో మారుస్తున్నారు. అదే మన కూకట్‌పల్లి నల్లచెరువు.సవాళ్లు అధికమించి : హైడ్రా ఏర్పాటు చేసిన తర్వాత తొలి విజయం అంబర్‌పేట బతుకమ్మకుంట చెరువు పునరుద్ధరణ. పూర్తిగా అదృశ్యం అయిన బతుకమ్మకుంటను హైడ్రాతో మొత్తానికి తిరిగి రప్పించారు. రెండోది కూకట్‌పల్లిలోని నల్లచెరువు. దీన్ని అద్భుతంగా, అందంగా ఆధునికీకరించారు. త్వరలోనే ఇది పర్యా టక మారనుంది. నగరంలో మొత్తం 13 చెరువుల అభివృద్ధి హైడ్రా ఆధ్వర్యంలో జరుగుతోంది.

# ఆదివారం హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు




హైదరాబాద్ : ఈ నెల 24వ తేదీన హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీసులు తెలిపారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు ఆదివారం తెల్లవారుజామున 4.30 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు అమల్లో ఉండనున్నాయి. హైదరాబాద్ రన్నర్స్ మారథాన్ కార్యక్రమం కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు తెలిపారు.పీపుల్స్ ప్లాజా, పీవీఎన్ఆర్ మార్గ్ దగ్గర రన్ ప్రారంభం కానుంది. ఖైరతాబాద్, పంజాగుట్ట, కేబీఆర్ పార్కు, జూబ్లీహిల్స్ చెక్ పోస్టు, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి మీదుగా గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వరకు మారథాన్ కొనసాగనుంది. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్, నెక్లెస్ రోటరీ, పంజాగుట్ట, రాజ్ భవన్ రోడ్డు, జూబ్లీహిల్స్, రోడ్డు నంబర్ 45 వద్ద ట్రాఫిక్ మళ్లించనున్నారు.పంజాగుట్ట, లిబర్టీ, ముషీరాబాద్, రాణిగంజ్, శ్రీనగర్ కాలనీ నుంచి వచ్చే వాహనాలను దారి మళ్లించనున్నారు. దీంతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626కు కాల్ చేయొచ్చని పోలీసులు సూచించారు.

# అర్జెంటీనాతో ఫ్రెండ్లీ మ్యాచ్ కేరళకు వస్తున్న మెస్సీ



తిరువనంతపురం: ప్రఖ్యాత ఫుట్‌బాల్ ప్లేయర్, అర్జెంటీనా జట్టు ఆటగాడు లియోనిల్ మెస్సీ( కేరళకు రానున్నాడు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వీ అబ్దుర్‌రహిమాన్ తెలిపారు. ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఆడేందుకు అతను కేరళ వస్తున్నట్లు చెప్పారు. నవంబర్ నెలలో ఆ ప్లేయర్ కేరళలో టూరు చేయనున్నాడు. తాజాగా అర్జెంటీనా ఫుట్‌బాల్ సంఘం కూడా ప్రకటన చేసింది. లియోనల్ స్కాలోనీ నేతృత్వంలోని జాతీయ జట్టు పలు ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఆడనున్నట్లు ఏఎఫ్‌ఏ చెప్పింది. దానిలో భాగంగానే లువాండా, అంగోలా, కేరళలో ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఉంటాయని పేర్కొన్నది. కేరళలో జరిగే స్నేహపూర్వక మ్యాచ్‌ను అక్టోబర్ లేదా నవంబర్‌లో నిర్వహించాలని లిఖితపూర్వక లేఖ కూడా ఇచ్చినట్లు కేరళ మంత్రి తెలిపారు. నవంబర్ 10 నుంచి 18వ తేదీ మధ్య కొచ్చిలో ఈ మ్యాచ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. కేరళలో అర్జెంటీనా జట్టుకు ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువగా ఉన్నది. 2011లో ఓసారి అర్జెంటీనా జట్టు ఇండియాలో పర్యటించింది. అప్పుడు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో వెనిజులాతో ఆడింది.

# ‘ఇంప్యాక్ట్ ప్లేయర్’గా కాదు వీడ్కోలు పలికేంత వరకూ సింహంలా ఆడుతా



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ‘ఇంప్యాక్ట్ ప్లేయర్’ నిబంధన ఎంత పాపులరో తెలిసిందే. జట్టు అవసరాన్ని బట్టి స్పెషలిస్ట్ బ్యాటర్ లేదంటే మిస్టరీ బౌలర్‌ను తీసుకొనే అవకాశాన్ని కల్పించే ఈ నియమాన్ని సద్వినియోగం చేసుకున్న ఆటగాళ్లు చాలామందే. పదహారో సీజన్‌లో ప్రవేశపెట్టిన ఈ రూల్‌ను ఉపయోగించుకొని పలువురు స్టార్ ఆటగాళ్లు ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగారు. ముంబై ఇండియన్స్ రోహిత్ శర్మ సైతం 18వ ఎడిషన్‌లో ఇంప్యాక్ట్‌గా ఆడాడు. కానీ, భారత స్టార్ విరాట్ కోహ్లీ కి మాత్రం ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా రావడం అస్సలు నచ్చదట. ఈ విషయాన్ని రాయల్ ఛాలెంజర్స్ ఆటగాడు స్వస్తిక్ చికరావెల్లడించాడు. అథ్లెట్‌ను తలపించే విరాట్ కోహ్లీ ప్రపంచంలోనే ఫిట్టెస్ట్ క్రికెటర్. మైదానంలో చిరుతలా కదిలే అతడు.. బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో ఆడినంత కాలం, చెక్కుచెదరని దేహధారుఢ్యం ఉన్నన్ని రోజులు తాను ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా ఆడడానికి ఏమాత్రం ఇష్టముండదని తనతో కోహ్లీ చెప్పాడని రెవ్‌స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో స్వస్తిక్ పేర్కొన్నాడు. ‘ఓసారి విరాట్ భయ్యాతో మాట్లాడాను. అప్పుడు అతడు తనకు క్రికెట్ మీదున్న ఫ్యాషన్ వెల్లడించాడు. నేను ఫిట్‌గా ఉన్నంత వరకూ క్రికెట్ ఆడుతా. ఆడినన్ని రోజులు సింహంలా గర్వంగా, రాజసంగా మైదానంలోకి దిగుతాను.

# బెంగళూరు అవుట్ షెడ్యూల్‌లో మార్పులు

## – మహిళల వన్డే వరల్డ్‌కప్



**న్యూఢిల్లీ:** ఊహించినట్టుగానే మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో భాగంగా బెంగళూరులో జరగాల్సిన ఐదు మ్యాచ్‌లను తరలించారు. చిన్నస్వామి స్టేడియంలో వీటి నిర్వహణకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవడంలో అక్కడి క్రికెట్ సంఘం (కేఎసీఏ) విఫలమైంది. దీంతో ఈ మ్యాచ్‌లన్నింటినీ నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియానికి తరలిస్తున్నట్టుగా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) శుక్రవారం ప్రకటించింది. ఈ ఏడాది ఐపీఎల్‌లో చాంపియన్‌గా నిలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ ర్యాలీ కారణంగా స్టేడియం బయట తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది మృతి చెందడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించి చిన్నస్వామిలో ప్రస్తుతానికి మ్యాచ్‌లను నిషేధించింది. ఇక డీవై పాటిల్ స్టేడియంలో మూడు లీగ్ మ్యాచ్‌లు ఓ సెమీస్, ఫైనల్ జరగాల్సి ఉంది. కానీ టైటిల్ పోరు మాత్రం పాక్ జట్టు విజయాలపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ దాయాది జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తే ఆ మ్యాచ్ కొలంబోలో నిర్వహిస్తారు. ఓవరాల్‌గా నవీ ముంబై, విశాఖపట్నం, గువాహటి, ఇండోర్, కొలంబోలో మహిళల వన్డే వరల్డ్‌కప్ జరుగుతుంది. మరోవైపు చిన్నస్వామి స్టేడియం వ్యవహారాన్ని కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ఓ కొలిక్కి తేలేకపోతే వచ్చే ఏడాది ఐపీఎల్ మ్యాచ్‌లకు కూడా దూరం కావాల్సి ఉంటుంది. మరికొన్ని మార్పులు..: ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌లో ఐసీసీ కొన్ని వేదికలను మార్చింది. దీనిలో భాగంగా సెప్టెంబరు 30న ఆతిథ్య జట్లు భారత్–శ్రీలంక మధ్య జరగాల్సిన ఆరంభ మ్యాచ్‌ను బెంగళూరు నుంచి గువాహటికి తరలించారు. అక్టోబరు 3న ఇంగ్లండ్–దక్షిణాఫ్రికా మ్యాచ్ కూడా గువాహటిలోనే జరుగుతుంది. అంతేకాకుండా 10న కివీస–బంగ్లాదేశ్ మ్యాచ్‌ను వైజాగ్ నుంచి గువాహటికి మార్చారు. ఇక అదే నెల 20న జరిగే శ్రీలంక–బంగ్లాదేశ్ మ్యాచ్, 23న జరిగే భారత్–కివీస మ్యాచ్‌లను నవీ ముంబైకి మార్చారు. మొత్తంగా విశాఖలో ఐదు మ్యాచ్‌లు జరుగనుండగా.. భారత జట్టు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలతో ఇక్కడే ఆడనుంది. సెలెక్టర్ల కోసం దరఖాస్తులు భారత క్రికెట్ జట్ల సెలెక్టర్ల కోసం వచ్చే నెల 10 లోగా బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇందులో పురుషుల క్రికెట్ కోసం రెండు, మహిళల క్రికెట్ కోసం నలుగురు సెలెక్టర్లను భర్తీ చేయాల్సి ఉంది. చీఫ్ సెలెక్టర్ అగార్కర్ (వెస్ట్ జోన్), అజయ్ రాత్రా (నార్త్)ల పదవీ కాలాన్ని బోర్డు మరో ఏడాది పొడిగించింది. దీంతో సౌత్, సెంట్రల్ జోన్ల సెలెక్టర్లను భర్తీ చేయాల్సి ఉంది. అయితే సౌత్ నుంచి మాజీ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజాకు దాదాపు చోటు ఖాయమైనట్టు సమాచా రం. మహిళల సెలెక్షన్ కమిటీలో శ్యామా డే షా మాత్రం కొనసాగనుండగా మిగతా నలుగురిని నియమించాల్సి ఉంది. మరోవైపు పురుషుల క్రికెట్ సెలెక్టర్‌గా పదవీకాలం ముగిసిన ఎస్.శరత్.. రెండోసారి జూనియర్ క్రికెట్ సెలెక్షన్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించడం దాదాపు ఖాయమైంది.

# క్రికెట్‌కు గౌహర్ వీడ్కోలు




హైదరాబాద్: క్రికెట్‌కు హైదరాబాదీ లెఫ్టామ్ స్పిన్నర్ గౌహర్ సుల్తానా వీడ్కోలు పలికింది. క్రికెటర్‌గా అన్ని ఫార్మాట్ల నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించింది. 37 ఏళ్ల సుల్తానా 2008లో భారత జట్టు తరఫున అరంగేట్రం చేసింది. 2009, 2013 వన్డే వరల్డ్‌కప్‌ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆమె, కెరీర్‌లో 50 వన్డేలు, 37 టీ20లు ఆడి మొత్తం 95 వికెట్లు సాధించింది. 2014 తర్వాత జాతీయ జట్టులో చోటు కోల్పోయిన సుల్తానా తిరిగి 2024 మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో యూపీ వారియర్స్ తరఫున మెరిసింది. ఈ ఏడాది కూడా వారియర్స్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆమె అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు దేశవాళీ పోటీలకు కూడా వీడ్కోలు పలికింది. కెరీర్ ఆసాంతం తనకు మద్దతుగా నిలిచిన కుటుంబ సభ్యులు, సహచర క్రికెటర్లు, కోచింగ్ సిబ్బంది, బీసీసీఐకి కృతజ్ఞతలు తెలిపింది. బీసీసీఐ లెవల్–2 శిక్షణ పూర్తి చేసిన సుల్తానా భవిష్యత్‌లో కోచ్‌గా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు పేర్కొంది.

# బ్యాంక్ మోసం కేసు అనిల్ అంబానీ ఆఫీసుల్లో సీబీఐ సోదాలు



ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. మనీలాండరింగ్ ఆరోపణలతో అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై కేంద్ర దర్యాప్తు సంస్థ సోదాలు చేపట్టింది. బ్యాంక్ మోసం కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్), అనిల్ అంబానీకి చెందిన కార్యాలయాల్లో సీబీఐ అధికారులు శనివారం సోదాలు చేస్తున్నారు. మనీ లాండరింగ్ ఆరోపణలతో సంబంధమున్న రూ. 2,000 కోట్ల మోసపూరిత ఎస్బీఐ రుణం కేసులో ఈ తనిఖీలు చేపట్టినట్టు సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. కాగా, 2017–19 మధ్య యస్ బ్యాంక్ నుంచి దాదాపు రూ. 3 వేల కోట్ల రుణం తీసుకొని దారి మళ్లించారన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత నెల అనిల్ అంబానీ ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఫ్రాడ్‌గా గుర్తించిన ఎస్బీఐకాగా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనిల్ అంబానీని ఇప్పటికే ఫ్రాడ్‌గా గుర్తించిన విషయం తెలిసిందే. రిలయన్స్ కమ్యూనికేషన్స్, దాని అనుబంధ సంస్థలు ఎస్బీఐసహా ఆయా బ్యాంకుల నుంచి మొత్తం రూ. 31,580 కోట్ల రుణాన్ని తీసుకున్నట్టు తాజా ఫైలింగ్‌నుబట్టి తెలుస్తున్నది. అయితే ఈ నిధులను దుర్వినియోగపర్చినట్టు తాము గుర్తించామని ఆర్కామ్‌కు పంపిన లేఖలో ఎస్బీఐ స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఆర్‌కామ్ నడుచుకున్నట్టు పేర్కొన్న బ్యాంక్.. దీన్నో మోసపూరిత రుణంగా వర్గీకరించాలని తమ ఫ్రాడ్ ఐడెంటిఫికేషన్ కమిటీ తీర్మానించినట్టు తేల్చిచెప్పింది. ఇచ్చిన రుణంలో రూ. 13,667.73 కోట్లను రుణ చెల్లింపులు, ఇతర అవసరాలకు వాడుకోవాలని..విషయం తెలిసిందే. రిలయన్స్ కమ్యూనికేషన్స్, అలాగే రూ. 12,692.31 కోట్లను కనెక్టెడ్ పార్టీల చెల్లింపులకు వినియోగించాలన్నది నిబంధన. కానీ 2016లో రుణ చెల్లింపులకు రూ. 6,265.85 కోట్లను, కనెక్టెడ్ పార్టీలకు రూ. 5,501.56 కోట్లనే ఇచ్చారని ఎస్బీఐ చెప్తున్నది. దేనా బ్యాంక్ నుంచి తీసుకున్న రూ. 250 కోట్ల రుణం, ఐఐఎఫ్‌సీఎల్ నుంచి పొందిన రూ. 248 కోట్ల రుణాలకు సంబంధించి కూడా ఇదే అవకతవకల్ని గుర్తించినట్టు సమాచారం. కాగా, ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం.. ఏదైనా ఖాతాను మోసంగా ప్రకటిస్తే.. 21 రోజుల్లోగా ఆ వివరాలను ఆర్బీఐకి నివేదించాల్సి ఉంటుంది. అంతేగాక పోలీసులు లేదా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు ఫిర్యాదు చేయాలి.

# విషయం తెలిసిందే. రిలయన్స్ కమ్యూనికేషన్స్,




బంగారం తాకట్టుపై రుణం తీసుకోవాలనుకుంటున్నారా అయితే మీకు సువర్ణ అవకాశం. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, గోల్డ్‌లోన్లు ఇచ్చే ఆర్థిక సేవల సంస్థలు కేవలం తక్కువ రుణం మంజూరు చేస్తున్నాయి. కానీ ప్రైవేట్ రంగ ఆర్థిక సేవల సంస్థయైన సౌత్ ఇండియన్ బ్యాంక్ మాత్రం తాకట్టుపెట్టిన పుత్తడి విలువలో 90 శాతం రుణం మంజూరు చేయనున్నట్టు శుక్రవారం ప్రకటించింది. ఇందుకోసం బ్యాంక్ ఎస్ఐబీ గోల్డ్ ఎక్స్‌ప్రెస్ పేరుతో ప్రత్యేక స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీం కింద ఖాతాదారుడికి వెనువెంటనే రుణాన్ని మంజూరు చేయడంతోపాటు ఎప్పుడైనా తిరిగి చెల్లింపులు జరుపుకునే వీలు కల్పించింది. మూడేండ్ల కాలపరిమితితో రూ. 25 వేల నుంచి రూ. 25 లక్షల లోపు ఎంతైనా రుణాన్ని మంజూరు చేయనున్నట్టు బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది. చిన్న వ్యాపారులే లక్ష్యంచిన్న స్థాయి వ్యాపారస్తులు లక్ష్యంగా చేసుకొని బ్యాంక్ ఈ ప్రత్యేక గోల్డ్ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీం కింద ఎంఎస్‌ఎంఈ, నాన్–ఎంఎస్‌ఎంఈ, చిన్న వ్యాపారస్తులు, కూరగాయల విక్రయదారులు, తమ వ్యాపార విస్తరణకోసం అవసరమయ్యే నిధులు, నిర్వహణ ఖర్చులు లేదా వ్యక్తిగత వెంచర్స్ కోసం అవసరమైన వారికి ఈ రుణాన్ని ఇవ్వనున్నది. రుణ గ్రహీతలకు పారదర్శకంగా, ఎలాంటి అదనపు ఖర్చులు విధించడం లేదు. పూర్తిగా డిజిటల్ రూపంలోనే రుణాన్ని మంజూరు చేస్తున్నది బ్యాంక్. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల్లో బంగారం తాకట్టుపై రుణాన్ని తీసుకోవచ్చునని తెలిపింది

# ద్వితీయార్ధంలో కొలువుల జాతర



ఉపాధి మార్కెట్ వర్తమాన ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో జోరందుకోనుంది. పలు యాజమాన్యాలు తమ సంస్థల్లో కొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు తెలియచేశాయి. దేశంలో ఉద్యోగాల మార్కెట్ ధోరణిపై నౌకరీ నిర్వహించిన ద్వైవార్షిక సర్వేలో ఈ విషయం వెల్లడయింది. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 72% మంది యాజమాన్య ప్రతినిధులు కొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా సిబ్బంది విస్తరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ద్వితీయార్ధంలో కొత్తగా కొంత మందిని ఉద్యోగాల్లో చేర్చుకునే యోచన ఉన్నట్టు 94% మంది తెలియచేశారు. దేశవ్యాప్తంగా విభిన్న రంగాలకు చెందిన 1,300 మంది యాజమాన్య ప్రతినిధులు అందించిన సమాచారం ఆధారంగా ఈ నివేదిక రూపొందించారు. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా పలువురు ఉద్యోగాలు కోల్పోతారన్న భయాలు విస్తృతంగా వ్యాపించిన వాతావరణంలో కూడా ఉద్యోగ మార్కెట్‌పై ఏఐ ప్రభావం అంతగా ఉంటుందని తాము భావించడంలేదని 87% మంది అన్నారు. పైగా ఉపాధి మార్కెట్‌కు ఏఐ చోదకశక్తిగా ఉంటుందని 13% మంది అభిప్రాయపడ్డారు. ఏఐ వల్ల ప్రయోజనం పొందే రంగాల్లో ఐటీ (42%), అనలిటిక్స్ (17%), బిజినెస్ డెవల్పమెంట్ (11%) ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తం అయింది. ప్రధానంగా ఏఐ ఆధారిత అవకాశాలు పెరుగుతాయన్నారు. నికరంగా అదనపు సిబ్బందిని నియమించుకోవడం ద్వారా సిబ్బంది విస్తరణ చేపట్టనున్నట్టు 72% మంది చెప్పడం ప్రోత్సాహకరమైన అంశమని నౌకరీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయెల్ అన్నారు. కొత్త టెక్నాలజీలకే డిమాండుస్పెషలైజ్డ్ టెక్నాలజీ విభాగాల్లో కొత్త ఉద్యోగాలకు డిమాండ్ ఉంటుందన్న సంకేతాలతో దేశంలో ఉపాధి సెంటిమెంట్ బల పడిందని నౌకరీ ఆ నివేదికలో తెలిపింది. 37% యాజమాన్యాలు ఐటీ విభాగంలో కొత్త ఉద్యోగులను నియమించుకోనున్నట్టు అన్నారు. కొత్త టెక్నాలజీలకే డిమాండుస్పెషలైజ్డ్ తెలపడం విశేషం. అయితే సాంప్రదాయిక టెక్నాలజీల కన్నా నూతన టెక్నాలజీ విభాగాల్లోనే కొత్త ఉద్యోగాల కల్పన జరుగనుంది. మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఏఐ ఆధారిత టెక్నాలజీ విభాగాల్లో సామర్థ్యాలను పెంచుకోవడం విభిన్న రంగాల పరిశ్రమలకు తప్పనిసరి అయిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. అనుభవం విషయానికి వస్తే 4–7 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి డిమాండు అధికంగా ఉన్నట్టు తేలింది. అనుభవం ఉన్న వారిని ఉద్యోగాల్లో చేర్చుకోవాలనుకుంటున్నట్టు 47% మంది తెలిపారు. ఎంట్రీ స్థాయి (మూడేళ్ల లోపు అనుభవం) ఉద్యోగులను నియమించుకుంటామని 29% మంది చెప్పగా 8–12 సంవత్సరాల అనుభవం గల వారిని తీసుకుంటామన్న వారి సంఖ్య 17% ఉంది. 13–16 సంవత్సరాల అనుభవం ఉన్న వారిని తీసుకుంటామన్న వారి సంఖ్య కేవలం 3% ఉంది.

# మ్యూచువల్ ఫండ్స్‌లో తొలిసారి ఇన్వెస్ట్ చేసేవారికి అదనపు ప్రోత్సాహకాలు





మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మహిళా మదుపరుల భాగస్వామ్యాన్ని పెంచడంపై మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే తొలిసారి పెట్టుబడులు పెట్టేవారికి అదనపు ప్రోత్సాహకాలను పరిచయం చేసే యోచనలో ఉన్నట్టు సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. శుక్రవారం ఇక్కడ భారతీయ మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ (యాంఫీ) నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన పాండే మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థలో అందర్నీ భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని, పురుషులతో సమానంగా మహిళలూ ప్రాతినిధ్యం వహించాలని, వారిపాత్ర లేనిదే ‘ఫైనాన్షియల్ ఇంక్లూజన్’ అసంపూర్తిగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చెప్పారు. ఇటీవలే ద్వితీయ, తృతీయ గుర్తుచేశారు. ఇన్వెస్టర్ ఫ్రెండ్లీగా..దేశంలో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమను మరింత పారదర్శకంగా, ఇన్వెస్టర్ ఫ్రెండ్లీగా మార్చే దిశగా అడుగులు మదుపరుల ప్రయోజనాలకు పెద్దపీట వేసేలా సెబీ పలు నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి విదితమే. స్టాక్ మార్కెట్ లావాదేవీల్లో అక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపడుతున్నది. అయినప్పటికీ మోసగాళ్ల బారినపడి చిన్న మదుపరులు నష్టపోతూనే ఉండగా, చట్టాలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 81
Sunday,august,24,2025



# శంకర వరప్రసాద్ పండగకి వస్తున్నారు వీరయ్యతో మరోసారి

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో 'మెగా157' అనే వర్కింగ్ టైటిల్‌తో సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. చిరంజీవి సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉంది. వచ్చే సంక్రాంతికి థియేటర్లలోకి రానుంది. శుక్రవారం చిరంజీవి పుట్టిన రోజు. ఈ సందర్భంగా మేకర్స్ ఈ చిత్రం టైటిల్‌ను ప్రకటించారు. 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్‌ను ఖాయం చే శారు. 'పండగకి వస్తున్నారు' అనేది దీని ట్యాగ్‌లైన్. టైటిల్ గ్లింప్స్‌లో... బాస్ అంటూ వచ్చే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో చిరంజీవి కొత్త మేకోవర్‌లో కనిపించారు. సూట్‌లో స్టయిల్‌గా సిగరేట్ తాగుతూ.. చేతిలో తుపాకీతో ఓ సీన్‌లో కనిపించారు. మరో సీన్‌లో గుర్రాన్ని నడిపిస్తూ సిగరేట్ కాలుస్తూ వింటేజ్ లుక్‌లో మైమరపించారు. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌లో 'రౌడీ అల్లుడు' ట్యూన్‌తో చిరంజీవి ఎంట్రీ అదిరిపోయింది. చివర్లో మన శంకరప్రసాద్ గారు..పండగకి వస్తున్నారు అంటూ హీరో వెంకటేశ్ వాయిస్ ఓవర్‌తో టైటిల్‌ని అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'చిరంజీవిని మీరు ఎలా చూడాలనుకుంటున్నారో సంక్రాంతికి రెండింతలు చూస్తారు. పాటలు, వినోదం అన్నీ అద్భుతంగా కుదిరాయి' అని అన్నారు. నిర్మాత




సాహు గారపాటి మాట్లాడుతూ 'చిరంజీవి సినిమాలను నేను, అనిల్ ఎలా చూస్తామో, ఎలా చూడాలనుకుంటున్నామో అలానే ఇందులో ఆయనను చూపించబోతున్నాం' అని అన్నారు. మరో నిర్మాత సుస్మిత కొణిదెల మాట్లాడుతూ 'నాన్నగారి పుట్టిన రోజున ఆయనతో లేకుండా మీ అందరి ముందు ఇలా ఉండటం బహుశా ఇదే మొదటిసారి. ఇవి నాకు మధుర క్షణాలు. మీ అందరి సపోర్టు కావాలి' అని అన్నారు. వీరయ్యతో మరోసారిమెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇదే కాంబినేషన్ మరోసారి తెరపై ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు సిద్ధమవుతోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని భారీగా నిర్మించనుంది. ఈ ప్రాజెక్టుకు 'మెగా 158' అని వర్కింగ్ టైటిల్ పెట్టారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటిస్తూ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ని విడుదల చేశారు. పోస్టర్‌లో నెత్తురు-గొడ్డలిని చూస్తుంటే యాక్షన్ మూవీలా అనిపిస్తోంది. ఈ ఏడాది చివర్లో షూటింగ్ మొదలు కానుంది. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలను తర్వాత వెల్లడించనున్నట్లు నిర్మాణ సంస్థ పేర్కొంది.

# ఓటీటీలో సంచలనం సృష్టిస్తోన్న కామెడీ సినిమా

ప్రస్తుతం ఓటీటీలో దూసుకుపోతున్న ఈ కామెడీ సినిమా గురించి తెలుసా..? ఎలాంటి ప్రమోషన్స్, హడావిడి లేకుండానే అడియన్స్ ముందుకు వచ్చింది. చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఓటీటీలోనూ దూసుకు పోతుంది. ఆ సినిమా మరెదో కాదండి.. పుష్ప విలన్ ఫహద్ ఫాసిల్ నటించిన కామెడీ ఎంటర్టైనర్ 'మారిసన్' . ఇటీవలే ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ లో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు ట్రెండింగ్ నంబర్ వన్ లో దూసుకుపోతుంది. తమిళంలో రూపొందించిన ఈ సినిమా జూలై 26న థియేటర్లలో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. బాక్సాఫీస్ వద్ద రూ.6 కోట్లు వసూలు చేసింది. ఇక ఇప్పుడు ఓటీటీలో భారీ స్పందన వస్తుంది.'మారిసన్' చిత్రానికి సుధీర్ శంకర్ దర్శకత్వం వహించారు. ఫహద్ తో పాటు ఇందులో వడివేలు కీలకపాత్ర పోషించారు. వీరిద్దరి పాత్రల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. లో 7.8 రేటింగ్‌ను పొందిన ఈ సినిమాకు



ఇప్పుడు ఓటీటీలో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇందులో ఫహద్ ఫాసిల్ దయాళన్ అనే దొంగ పాత్రలో కనిపించారు. జైలు నుంచి విడుదలైన తర్వాత వేలాయుధం పిళ్లై (వడివేలు) అనే వృద్ధుడిని కలుస్తాడు. వేలాయుధం పిళ్లై ధనవంతుడు. కానీ మతిమరుపు సమస్యతో బాధపడుతుంటాడు. అతడిని తన బైక్ పై బంధువుల ఇంటివద్దకు తీసుకెళ్తానని దయాళన్ సహాయం చేసేందుకు ముందుకు వస్తాడు. ఆ తర్వాత ఇద్దరి ప్రయాణంలో ఎలాంటి మలుపులు వచ్చాయి..? అనేది సినిమా. ప్రతి క్షణం ఉత్కంఠ పెరుగుతుంది. అలాగే కొన్నిసార్లు నవ్వు, కొన్నిసార్లు ఉత్కంఠభరితమైన భావోద్వేగ క్షణాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి.


# డ్యూడ్ సంగీత ప్రయాణం

క్రేజీ యువజంట ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు నటిస్తున్న పాన్ ఇండియా యూత్‌ఫుల్ ఎంటైర్టైనర్ 'డ్యూడ్'. శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. కీర్తిశ్వరన్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీపావళి కానుకగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది.ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమాలోని తొలి పాటను ఈ నెల 28న విడుదల చేయనున్నట్టు మేకర్స్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. 'బూమ్ బూమ్' అంటూ సాగే ఈ పాట ఎనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ట్రెండీ, ట్కస్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నికేత్ బొమ్మి, సంగీతం: సాయి అభ్యంకర్.



# అనిరుధ్ రవిచందర్‌కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

కోలీవుడ్ యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్‌కు మద్రాస్ హైకోర్ట్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. అనిరుధ్ 'హుకుమ్' పేరుతో ప్రపంచవ్యాప్తంగా మ్యూజికల్ కన్సర్ట్‌లు నిర్వహించబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆగస్టు 23న చెన్నైలోని కువత్తూర్ సమీపంలో ఉన్న స్వర్ణభూమి రిసార్ట్స్‌లో ఒక భారీ కన్సర్ట్‌ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కోసం ఇప్పటికే బుకింగ్స్ కూడా స్టార్ట్ అవ్వగా.. భారీ స్థాయిలో దీనికి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ కన్సర్ట్ నిర్వాహకులు కలెక్టర్ అనుమతి పొందలేదని.. అలాగే వేడుకకు వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించలేదని పేర్కొంటూ చెయ్యూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు పనైయూర్ బాబు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై విచారణ



# అదే తప్పు మళ్లీ మళ్లీ చేస్తున్న కీర్తి సురేష్

సినిమా ఇండస్ట్రీలోకి ఎన్నో ఆశలు, కలలతో వచ్చేవారు చాలా మంది ఉంటారు. ఒకటి రెండు హిట్లు రావడం సరే కానీ ఆ క్రేజ్‌ను నిలబెట్టుకోవడమే నిజమైన సవాలు. ఒకసారి మనం అనుకున్న స్థాయిలో అవకాశాలు రాకపోయి పర్లేదు, కానీ ఉన్న పేరు కూడా దెబ్బతింటే, మళ్లీ మునుపటిలా ఎదగడం అసాధ్యమే. ఈ తరహా పరిస్థితులను ఇప్పుడు కీర్తి సురేష్ ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. 2018లో వచ్చిన మహానటి సినిమాతో ఆమె సినీ పరిశ్రమలో ఒక మైలురాయిగా నిలిచింది. సావిత్రిగా చేసిన ఆమె పోషణ, నటనకు విమర్శకులు, ప్రేక్షకుల నుంచి అపారమైన ప్రశంసలు వచ్చాయి. అదే సినిమా ఆమెకు జాతీయ పురస్కారాన్ని కూడా తీసుకొచ్చింది. అయితే ఆ తరువాత ఆమె కెరీర్ గమనం తగ్గుతూ వచ్చింది. కొన్ని మంచి సినిమాలు చేసినా, "మహానటి" స్థాయి హిట్ మాత్రం రాలేదు. "దసరా" వంటి సినిమాలతో మెప్పించినా, వాటి తర్వాత ఆమె కెరీర్ మరింత బలపడేలా మారలేదు. ఇప్పుడు తాజాగా తమిళ పరిశ్రమలో కీర్తి చేయబోతున్న ఒక కొత్త సినిమా గురించి వార్తలు వైరల్ అవుతున్నాయి. డ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమా ఒక కొత్త దర్శకుడు డైరెక్ట్ చేయబోతున్న ప్రాజెక్ట్‌గా సినీ వర్గాల్లో చెబుతున్నారు. ఇందులో కీర్తితో పాటు మరో హీరోయిన్ కూడా ఉన్నట్లు సమాచారం. దీంతో ఆమె అభిమానుల్లో ఆందోళన మొదలైంది. "ఇలాంటి కథలు ఎంచుకోవడం, కొత్త దర్శకులతో పని చేయడం ఆమె స్థాయికి సరిపోయేదేనా?" అన్న చర్చ సాగుతోంది.ఇద్దరు హీరోయిన్స్ ఉన్న సినిమాలు, డిఫరెంట్ కాన్సెప్ట్ కీర్తికి ఎంత వరకు ఉపయోగపడతాయి అన్నది ఇప్పుడు ఆసక్తి కరమైన ప్రశ్నగా మారింది. కీర్తి నటించిన రివాల్వర్ రీటా విడుదలకు సిద్ధంగా ఉంది. మరో సినిమా కన్నె వేడిడ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.



ఈ రెండు చిత్రాలపై కూడా అంచనాల కన్నా ఆందోళనే ఎక్కువగా ఉంది.డ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్ ఒకవేళ ఇవి ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతే, ఆమె తీసుకున్న తాజా నిర్ణయాలపై పునః పరిశీలించుకోవల్సిన అవసరం ఎంతైన ఉంది. ఇక బాలీవుడ్‌లో కీర్తి చేసిన ఎక్స్‌పోజింగ్ రోల్స్ కూడాడ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్ ఆమెకి నెగెటివిటీని తెచ్చిపెట్టింది. చాలా మందికి ఇన్‌స్పిరేషన్‌గా ఉన్న కీర్తి ఇలాంటివి చేయాలా? అంటూ కొందరు నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

# టాలీవుడ్ నటుడిపై ఆయన భార్య సంచలన ఆరోపణలు

టాలీవుడ్ నటుడు ధర్మ మహేష్ ఇటీవల కట్నం వేధింపుల కేసు కారణంగా ఒక్కసారిగా హాట్ టాపిక్ అయ్యాడు. 'సిందూరం', 'డ్రింకర్ సాయి' వంటి చిత్రాల్లో నటించిన ధర్మపై ఆయన భార్య గౌతమి తీవ్ర ఆరోపణలు చేస్తూ గచ్చిబౌలిలోని మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త తనను కట్నం కోసం వేధిస్తున్నాడని, మరో యువతితో అక్రమ సంబంధం కొనసాగిసున్నాడని గౌతమి ఆరోపించారు. ఓ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గౌతమి మాట్లాడుతూ, 2013 నుంచి ధర్మ మహేష్‌తో తనకు పరిచయం ఉందని, పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నామని చెప్పారు. కానీ సినిమా రంగంలోకి వచ్చిన తరువాత మహేష్ ఉమెనైజర్‌గా మారిపోయాడని, తాను నటించిన హీరోయిన్లు తరచూ ఇంటికి వచ్చేవారని ఆమె వెల్లడించారు."నువ్వేమైనా వందల కోట్లు కట్నం తెచ్చావా? మా అబ్బాయికి తగిన స్థాయి నీది కాదు" అంటూ మహేష్ పేరెంట్స్ తీవ్రంగా వేధించేవారని తెలిపారు. దీంతో పాటు, భర్త నటుడిగా మారిన తరువాత చెడు అలవాట్లకు, వ్యసనాలకు బానిసయ్యాడని గౌతమి ఆరోపించారు.తన భర్త ధర్మ మహేష్ తరచూ తనను చంపుతానని బెదిరిస్తున్నాడు. "తన ప్రొటెక్షన్ కోసమే ఫైట్ చేస్తున్నా, అతడితో ఇక జీవితం కొనసాగించేది లేదు" అని గౌతమి




తేల్చి చెప్పారు. వాళ్లకు వారి ఇష్టం వచ్చినట్లు జీవించొచ్చు. కానీ నా జీవితం నాశనం చేసే హక్కు వారికి లేదు. న్యాయ వ్యవస్థ మీద నాకెన్నడూ నమ్మకమే ఉంది. నాకు, నా బిడ్డకు భద్రత కోరుకుంటున్నా అని ఆమె పేర్కొన్నారుధర్మ మహేష్ అక్కే అతనికి చెడు అలవాట్లు నేర్పించిందని, తల్లిదండ్రులు కొడుకునే తప్పు మార్గంలో నడిపిస్తున్నారని గౌతమి ఆరోపించారు. అతను పసిపిల్లడు కాదు. తన చర్యలకు అతడే బాధ్యత వహించాలి. అతనికి ఎవరు లీగల్ సపోర్ట్ ఇస్తున్నారో తెలుసుకోవాలనిపిస్తోంది అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతమంది పెద్దలు కూడా ధర్మ మహేష్‌ను కంట్రోల్ చేయలేకపోయారని గౌతమి చెబుతుండగా, ధర్మ ఈ ఆరోపణలకు ఎలా స్పందిస్తాడు అన్నది ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకూ ధర్మ మహేష్ నుంచి అధికారిక స్పందన రాకపోయినా, ఈ కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. పెళ్లైన కొత్తలోనే ధర్మకు యాంగర్ మేనేజ్‌మెంట్ ఇష్యూస్ ఉండేవని, ఇంట్లో వస్తువులు పగలగొట్టేవాడని, తన కారు డోర్‌ను కూడా విరగ్గొట్టాడని గౌతమి చెప్పారు. పబ్లిక్ ఇమేజ్ కోసం నటుడిగా మారిన అతను, ఇంటి విషయాల్లో మాత్రం విలన్‌లా మారాడు అంటూ ఆమె తీవ్ర ఆరోపణలు చేసింది.

# ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో ఎంట్రీకి రెడి

తెలుగు సినీ ప్రపంచంలో మరో స్టార్ వారసుడు తెరంగేట్రానికి సిద్ధమవుతున్నాడు. సూపర్ స్టార్ మహేష్ బాబు అన్నయ్య, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని త్వరలో హీరోగా పరిచయం కానున్నారు. ఇక జయకృష్ణ తొలి సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ, సీనియర్ నటి రవీనా టండన్ కుమార్తె రషా తడానీ ఎంపికైందని సమాచారం. రవీనా టాండన్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవసరం లేదు. బాలకృష్ణతో 'బంగారు బుల్లోడు', నాగార్జునతో 'ఆకాశ వీధిలో', మోహన్ బాబుతో 'పాండవులు పాండవులు తుమ్మెద' లాంటి చిత్రాల్లో నటించింది. ఇప్పుడు ఆమె కూతురు రషా తడానీ తెరంగేట్రం చేయనుంది.రషా ఇప్పటికే బాలీవుడ్‌లో నటన ప్రారంభించింది. జనవరిలో విడుదలైన హిందీ చిత్రం 'ఆజాద్' ద్వారా అజయ్ దేవగణ్ కుమారుడు అమన్ దేవగణ్ సరసన కథానాయికగా నటించి, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. 'ఆర్‌ఎక్స్ 100', 'మహాసముద్రం', 'మంగళవారం' చిత్రాలతో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి ఈ కొత్త జంటను వెండితెరపై పరిచయం చేయనున్నాడు. ఒక ఎమోషనల్ లవ్ స్టోరీ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కనున్నట్టు సమాచారం.ఒక్క సినిమాతో రెండు సినీ కుటుంబాల వారసుల్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే క్రేజ్ ఏర్పడింది. జయకృష్ణ డెబ్యూట్, రషా మొదటి తెలుగు సినిమా కావడంతో సినీ




ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఘట్టమనేని కుటుంబానికి చెందిన జయకృష్ణ, రవీనా టండన్ కూతురు రషా తడానీ కలిసి తెలుగు తెరకు రాబోతుండటంతో ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. అజయ్ భూపతి తెరకెక్కించనున్న ఈ ప్రాజెక్ట్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జయకృష్ణ తండ్రి రమేశ్‌బాబు 1974లో బాలనటుడిగా వెండితెరకు పరిచయం అయ్యారు. 'అల్లూరి సీతారామరాజు', 'మోసగాళ్లకు మోసగాడు', 'దేవుడు చేసిన మనుషులు' వంటి చిత్రాల్లో బాలనటుడిగా నటించి తన నటనతో ప్రేక్షకుల ప్రశంసలు పొందారు.ఆపై 'నా ఇల్లే నా స్వర్గం', 'అన్నా చెల్లెలు', 'పచ్చతోరణం', 'సామ్రాట్', 'కృష్ణగారి అబ్బాయి' తదితరంగా మొత్తం 17 చిత్రాల్లో కథానాయకుడిగా కనిపించి ప్రేక్షకులని అలరించారు. రమేశ్‌బాబు తన తమ్ముడు మహేశ్‌బాబుతో కలిసి 'అర్జున్', 'అతిథి' చిత్రాలను నిర్మించిన విషయం తెలిసిందే.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567